



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


లాల్‌దర్వాజా మహాకాళి అమ్మవారి బోనాలు ప్రారంభం..




సోమవారం 21 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 115 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# రాహుల్‌తో కలిసి ప్రధాని వద్దకు!

**బీసీ రిజర్వేషన్ల పెంపునకు సహకరించాలని మోదీని కోరనున్న సీఎం రేవంత్**

**మోదీ అపాయింట్‌మెంట్ కోసం యత్నం**

**బీసీ బిల్లుల అంశంపై పార్లమెంటులో చర్చ కోసం పట్టుబట్టాలని నిర్ణయం**

**రిజర్వేషన్ల పెంపుపై ఇండియా కూటమి ఎంపీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

**ఇందుకోసం రెండు, మూడు రోజులు ఢిల్లీలోనే ఉండనున్న ముఖ్యమంత్రి**

**కార్యాచరణపై భట్టి, ఉత్తమ్‌లతో భేటీ**


**బీసీ బిల్లులతోపాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వనరుల సమీకరణపైనా చర్చ**

హైదరాబాద్, జూలై 20 : తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సహకరించాలని ప్రధాని మోదీని కోరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీతో కలిసి వెళ్లి మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉందని, ఈ మేరకు ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నారని సమాచారం. తెలంగాణలో చేపట్టిన కులగణన, అందులో వెల్లడైన వివరాలు, అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు తదితర అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నారని తెలిసింది. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో.. ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల అంశంపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా



# రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా!

**గాయకుడికి నగదు పురస్కారాన్ని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, జూలై 20: స్వయంకృషితో ఎదిగిన పాతబస్తీ కుర్రోడు.. ప్రముఖ గాయకుడు.. రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ సర్కారు రూ.కోటి నజరానా ప్రకటించింది. పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్‌కు నగదు పురస్కారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో 'నాటు.. నాటు..' పాట పాడడం ద్వారా అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఈ పాటకు ఆస్కార్ పురస్కారం దక్కిన


# హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!

**అనుబంధంగా క్రీడా పాఠశాల కూడా..**

**వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**

**ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై స్పందన**

వరంగల్, జూలై 20 రాష్ట్రంలో మరో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్లలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, దానికి అనుబంధంగా క్రీడా పాఠశాలను మంజూరు చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, యశస్వినీరెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం



# మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ : బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని వ్యాఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొచ్చా ) లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని నేడు ఆయన దర్శించుకున్నారు. అమ్మవారికి మల్లుతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ, దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.



# ఢిల్లీకి చేరిన పంచాయితీ

**బండి వర్సెస్ ఈటల మాటల యుద్ధం..**

**హైకమాండ్ స్పందనపై ఉత్కంఠ**

**నేడు నడ్డాతో రాంచందర్‌రావు భేటీ**

హైదరాబాద్, జూలై 20 : కమలం పార్టీ పంచాయితీ ఢిల్లీకి చేరింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బహిరంగంగా చేసిన తీవ్ర విమర్శలు బీజేపీతోపాటు మిగతా రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే..! దీనిపై పార్టీ అధినాయకత్వం ఎలా స్పందించబోతోంది? అనేది ఉత్కంఠంగా మారింది. ఈటలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందా? లేక సంజయ్‌తో సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది. పార్టీ రాష్ట్ర అధ్య... ...ండడంతో.. అధిష్ఠానం వైఖరి ఆసక్తికరంగా మారిందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈటల వ్యాఖ్యలకు సంబంధించి రాష్ట్ర పార్టీ ముఖ్యులు వీడియో క్లిప్పింగ్‌లను శనివారమే పార్టీ అధినాయకత్వానికి నివేదించగా, ఆదివారం మరో నివేదికను అందించినట్లు సమాచారం. ఈటల నాలుగేళ్ల క్రితం పార్టీలో చేరినప్పటి నుంచి.. ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యతను ఈ నివేదికలో పొందుపరిచారు. "ఈటల రాజేందర్, ఆయన అనుచరులు బీజేపీలో చేరి నాలుగేళ్లయ్యింది. నాటి కేసీఆర్ సర్కారు ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, కేసులు పెట్టి జైలుకు పంపేందుకు సిద్ధమైతే.. బీజేపీ ఆదుకుంది. పార్టీలో చేర్చుకుని, హుజూరాబాద్ ఉప ఎన్నికలో



# రాహుల్‌తో కలిసి ప్రధాని వద్దకు!

విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఆమోదించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటూ కేంద్రానికి పంపిన బిల్లులపై పార్లమెంటులో చర్చ పెట్టించి, ఆమోదింపజేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఇండియా కూటమి మద్దతు కూడగట్టాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కేంద్రంపై అన్ని వైపుల నుంచీ ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమయ్యారు. పార్లమెంటు సమావేశాల్లో చర్చకు వీలుగా ఇండియా కూటమి ఎంపీలకు.. తెలంగాణలో కులగణన వివరాలు, రిజర్వేషన్ల పెంపు ఆవశ్యకత, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్.. రెండు, మూడు రోజులు అక్కడే ఉండనున్నారు.

రాహుల్, సీఎంతో కలసి ప్రధానితో భేటీ అవుతాం: ఎంపీ చామల

తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించి, కేంద్రానికి పంపిన బిల్లులపై లోక్‌సభలో గళం విప్పుతామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఈ విషయంలో ఇండి కూటమి ఎంపీలందరి మద్దతు కూడగడతామని తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీలో రాహుల్‌గాంధీతో చర్చిస్తారని, ఇండి కూటమి ఎంపీలతోనూ ప్రత్యేకంగా మాట్లాడతారని వెల్లడించారు. రాహుల్, రేవంత్, భట్టిలతో వెళ్లి మోదీని కలుస్తామని, రాజకీయాలను పక్కనపెట్టి బిల్లులను ఆమోదించాలని కోరుతామని చామల తెలిపారు. ప్రధాని మోదీ ఓబీసీల విషయంలో సానుకూలంగానే వ్యవహరిస్తున్నారని.. బీసీ బిల్లుల విషయంలోనూ సానుకూలంగానే ఉంటారని ఆశిస్తున్నామని చెప్పారు. మెట్రో రెండోదశ విస్తరణ, రీజినల్ రింగు రోడ్డు ఉత్తరభాగం పనులు వేగవంతం చేయడంతోపాటు, మూసీ పునరుజ్జీవనానికి నిధులు ఇవ్వాలని పార్లమెంటులో డిమాండ్ చేయనున్నట్టు తెలిపారు.

భట్టి, ఉత్తమ్‌లతో సీఎం భేటీ

అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లుల విషయంలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌లతో సీఎం రేవంత్ భేటీ అయి చర్చించారు. ఆదివారం సాయంత్రం సీఎం నివాసంలో సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో బీసీ బిల్లుల ఆమోదానికి ఉన్న ప్రాముఖ్యత, రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితులు, కులగణన వివరాలు, స్వతంత్ర నిపుణుల కమిటీ అధ్యయనం చేసి చెప్పిన ఫలితాలను కేంద్రానికి వివరించాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే ఈ అంశంపై రాహుల్‌గాంధీతోపాటు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలతో భేటీకావాలని నిర్ణయానికి వచ్చారు. ఇక ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆర్థిక వనరుల సమీకరణ తదితర అంశాలపైనా చర్చించినట్టు తెలిసింది.

# ఢిల్లీకి చేరిన పంచాయితీ

టిక్కెట్ ఇచ్చింది. ఆయన గెలుపుకోసం పార్టీ శ్రేణులు అహరహం శ్రమించాయి.

3 వేల మంది కాషాయ కార్యకర్తలతోపాటు ఆరెస్సెస్ కార్యకర్తలు, జాతీయవాదులంతా హుజూరాబాద్‌లో ఊరూరా పాగా వేసి.. సొంత ఖర్చుతో తింటూ, సత్రాల్లో, చెట్ల కింద బస చేస్తూ.. ఇంటింటికీ వెళ్లి, ఈటల గెలుపును భుజాన వేసుకుని పనిచేశారు. బీజేపీలో చేరిన కొద్ది రోజులకే ఈటలను ఏకంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఆయనకున్న రాజకీయ అనుభవం, నేతలతో ఉన్న పరిచయాలను దృష్టిలో పెట్టుకుని, ఏకంగా జాయినింగ్స్ కమిటీ బాధ్యతలను కూడా అప్పగించారు. అయితే.. ఒక్క ముఖ్య నేతను కూడా ఆయన బీజేపీలోకి తీసుకురాలేకపోయారు. అటు గజ్వేల్, ఇటు హుజూరాబాద్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించడమే కాకుండా.. కేసీఆర్‌ను ఢీకొట్టడానికి అన్ని విధాలా పార్టీ అండగా నిలిచింది.అయినా రెండు స్థానాల్లో చేదు ఫలితమే మిగిలింది. అయినప్పటికీ గత పార్లమెంట్ ఎన్నికల్లో సునాయసంగా గెలిచే మల్కాజిగిరి టక్కెట్ ఇచ్చి గెలిపించుకున్నాం" అని ఆ నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు, ఈటల అనుచరులకు పదవులు, ప్రాధాన్యత ఇవ్వలేదనే ప్రచారాన్ని తిప్పికొడుతూ.. కరీంనగర్ జిల్లా, మండల, బూత్ కమిటీల జాబితాను పార్టీ జిల్లా నాయకత్వం విడుదల చేసింది. అందులో ఈటల రాజేందర్ అనుచరులకే 60 శాతానికిపైగా పదవులను కట్టబెట్టినట్లు పేర్కొంటూ.. వారి వివరాలను విడుదల చేసింది. కాగా, సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు కూడా ప్రారంభం కానుండడంతో.. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తోపాటు కొంతమంది పార్టీ ఎంపీలు ఆదివారం ఢిల్లీ వెళ్లారు. ఈటల మాత్రం సోమవారం ఉదయం వెళ్లనున్నారు.

నేడు నడ్డాతో రాంచందర్‌రావు భేటీ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా సంజయ్, ఈటల మధ్య తలెత్తిన విభేదాల అంశం కూడా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాలను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకుంటారని ఆ వర్గాల తెలిపాయి.

# లాల్‌దర్వాజా మహాకాళి అమ్మవారి బోనాలు ప్రారంభం..

హైదరబాద్

పాతబస్తీ లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారి బోనాల జాతర ఘనంగా ప్రారంభమైంది. ఉదయం అమ్మవారికి కుమ్మరి బోనం సమర్పించారు. గోల్కొండ కోటపై జగదాంబిక ఎల్లమ్మకు తొలి బోనంతో మొదలైన బోనాలు ఈ లాల్ దర్వాజ బోనాలతో చివరి అంకానికి చేరుకున్నాయి. ఈ లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నగరవాసులు సిద్ధమయ్యారు. ఆషాడంలో మొదటిగా గోల్కొండ బోనాలు, రెండోది బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, ఆ తరువాత సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలు అనంతరం వచ్చే ఆదివారం రోజున లాల్‌దర్వాజ బోనాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ నేపథ్యంలో లాల్‌దర్వాజ బోనాల జాతర నేటి తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమైంది. అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భారీగా భక్తులు తరలివస్తున్నారు. అమ్మవారి పాటలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులు భారీగా ఆలయానికి తరలి వస్తుండటంతో అమ్మవారి దర్శనానికి గంటల సమయం పడుతోంది. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద నాలుగు క్యూలైన్లు ఏర్పాటు చేశారు బోనాలు తెచ్చేవారి కోసం ప్రత్యేకంగా ఒక క్యూలైన్ ఉంది. అలాగే భక్తుల కోసం రెండు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.

%కూశ్రీంశీ =ఘుశ ఎ-కూశ్రీశ్రీ్రఖుతీఎ వీవవ్‌అఅస్త్ర% ఎ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు %- % మరి కాసేపట్లో అఖిలపక్షం భేటీ

రేపు అమ్మవారి భవిష్యవాణి చెప్పే సంప్రదాయ కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది. ఒక మహిళ మట్టికుండపై నిలబడి భవిష్యవాణి వినిపించనుంది. సోమవారం సాయంత్రం లాల్ దర్వాజా నుంచి చార్మినార్, ఢిల్లీ దర్వాజ వరకు ఘటాల ఊరేగింపు, పోతరాజు విన్యాసాలు జరగనున్నాయి. ఇవి కనులపండుగగా సాగుతాయి. అందుకే ప్రభుత్వం రేపు అధికారిక సెలవు ఇచ్చింది. సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు మూతపడతాయి. లక్షలాదిగా భక్తులు తరలిరానుండటంతో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపడుతున్నారు. 1200 మంది పోలీసులు, 10 షీ టీమ్స్‌తో ఆలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు లిక్కర్ షాపులు బంద్ .

బోనాల పండుగ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు కంపౌండ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా పబ్బులు, క్లబ్బులు, స్టార్ హోటళ్లలో సైతం మద్యం సరఫరాను ఆ ఒక్కరోజు నిలిపివేస్తున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా మద్యం, కల్లు విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఇంద్రకీలాద్రిపై 25నుంచి శ్రావణ సందడి

## నెలరోజుల పాటు శ్రావణ ఉత్సవాలు

## ఆగస్ట్ 8న వరలక్ష్మీ వ్రత వేడుకలు

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై త్వరలో శ్రావణ మాస సందడి మొదలుకానుంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో ఈ నెల 25 నుండి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు- విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఏడాదిలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, పవిత్రోత్సవాలకు సంబంధించిన తేదీలను ఆలయ అధికారులు విడుదల చేశారు. 25 నుంచి మొదలుకుని ఆగస్టు 23 వరకూ 'శ్రావణ' ఉత్సవాలు జరగనున్నాయి. శ్రావణమాసం రెండో వారం ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతం వేడుకలు జరుగనున్నాయి. ఈ రోజున దుర్గమ్మ వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి శ్రావణ శుద్ధ చతుర్దశి శుక్రవారం ఆగస్టు 10వ తేదీ వరకు మూడురోజులపాటు- పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు జరిగే 3 రోజులూ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించే అన్ని ప్రత్యక్ష, పరోక్ష సేవలను నిలిపివేస్తారు. 11వ తేదీ నుంచి యథావిధిగా అన్ని ఆర్జిత సేవలు కొనసాగుతాయి. ఆగస్టు 16వ తేదీన కృష్ణాష్టమిని పురస్కరించుకుని దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఆగస్ట్ 23వ తేదీన ఆలయ ప్రాంగణంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరుగుతాయని ఆలయ వైదిక కమిటీ- వెల్లడించింది. ఈ వ్రతాలకు సంబంధించిన దరఖాస్తులను ఆలయ ప్రాంగణంలో రెండు, మూడు రోజుల పాటు- భక్తులకు అందజేస్తారు.



# ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

## స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ

మెదక్: మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్ శనివారం మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్ధన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు- అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.



# హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!

ఉనికిచర్లలో జాతీయ రహదారికి ఆనుకుని 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందని సీఎం దృష్టికి తెచ్చారు.
ఉమ్మడి జిల్లాల వారీగా క్రీడా మైదానాలు, క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించారు. ఓరుగల్లు నగరంలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, విధివిధానాలు సిద్ధం చేయాలంటూ యువజన, క్రీడల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. నెలాఖరులోగా స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు. అతి త్వరలోనే క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల మంజూరుకు చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి వారం, పది రోజుల్లో ఉత్తర్వులు జారీ కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, తమ విజ్ఞప్తికి వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా!

సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్‌కు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ.కోటి నగదు పురస్కారం అందిస్తామనీ చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'ఓల్డ్ సిటీ నుంచి ఆస్కార్ దాకా వెళ్లిన కుర్రోడు' అంటూ రాహుల్‌ను కొనియాడారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్.. తెలంగాణ యువతకు మార్గదర్శకుడని పేర్కొన్నారు. ఆయనకు అందించే పురస్కారంపై త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని చెప్పారు. ఆదివారం పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు రూ.కోటి నజరానాను ప్రకటించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

## ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం

## రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

హైదరాబాద్: పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ
రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు

## నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి

తిరుపతి,జూలై19: నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ- కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి

## తనను అరెస్ట్ చేసి ఆనదించాలన్నదే వారి అభిమతం

## ఈ కేసుల న్యాయస్థానంలో నిలువదని వ్యాఖ్య

విజయవాడ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో భాగంగా వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి విజయవాడలో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న ఆయన శనివారం నేరుగా సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన ఈ కేసులో ఏ4గా ఉన్నారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. మిథున్‌రెడ్డి రాక నేపథ్యంలో సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించారు. మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆగమేఘాలపై సమర్పించారు. ఇదిలావుంటే లిక్కర్ కేసులో తనను అనవసరంగా ఇరికించారని, ఇది చెల్లదని మిథున్ రెడ్డి
అన్నారు. కావాలనే వారు తనను అప్రతిష్ట చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడుతానని అన్నారు. తనను అరెస్ట్ చేసి ఆనందం పొందాలని చూస్తున్నారని కూడా వ్యాఖ్యానించారు.

# మద్యం కుంభకోణంపై సిట్ ఛార్జ్‌షీట్

విజయవాడ:వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 300 పేజీలతో ప్రిలిమినరీ ఛార్జ్‌షీట్‌ను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించారు. దీనితో పాటు- వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను జతచేశారు. మొత్తం రూ.62 కోట్లు సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 268 మంది సాక్షులను విచారించినట్లు- ఛార్జ్‌షీట్‌లో వెల్లడించారు. 11 మంది వాంగ్మూలాలు, రిమాండ్ రిపోర్టులు, ఇతర పత్రాలను దీనికి జతచేశారు. వివిధ బ్యాంకులు, ఆస్పత్రులు, బంగారం షాపులు, రియల్ ఎస్టేట్ కంపెనీల్లో పెట్టుబడుల వివరాలకు సంబంధించిన స్టేట్‌మెంట్‌లను కూడా స్వాధీనం చేసుకుని ఛార్జ్‌షీట్‌లో సిట్ పొందుపరిచింది. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి పేరు దీనిలో ఉన్నప్పటికీ ఆయన పాత్రను అధికారులు పేర్కొనలేదు. మద్యం ముడుపులు షెల్ కంపెనీల ద్వారా రావడం, బ్లాక్‌ను వైట్‌గా మార్చడం తదితర అంశాలను వెల్లడించింది. 20 రోజుల్లో మరో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని సిట్ తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉందని.. త్వరలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఇకపోతే లిక్కర్ వ్యవహారం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి విచారణ శనివారం సాయంత్రం ముగిసింది. ఐదు గంటలుగా ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకూ 268 మంది సాక్షులను విచారించినట్టు సిట్ తెలిపినట్లు- తెలుస్తోంది.

# నేతకాని మెహర్లకు నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబుకి వినతి





**జ్యోతి నగర్ఎన్టిపిసి, జూలై 20: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నేతకాని/మహర్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు విన్నవించారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన బృందంతో హైదరాబాదులో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేతకాని/మహర్ కులస్తులు 15 లక్షలకు పైగా ఉన్నారని, నూటికి ఎనభై శాతం ప్రజలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడంవల్ల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు నేతకాని/మహర్ కులానికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతకాని/మహర్లను నామినేటెడ్ పదవుల్లో తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకాని/మహర్ కులస్తుల జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్ లు, ఎంపిటీసీ, జడ్పిటిసి టికెట్లు కేటాయించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం నేతకాని కులస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పొలాల అమావాస్య, సీతంపేట దీపావళి బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో నేతకాని/మహర్ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తానని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామణి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్, బందెల రాజశేఖర్, బందెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ 28వ డివిజన్ ప్రెసిడెంట్ గా చేరాల ఋషేంద్రం నియామకం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం గోదావరిఖని 28వ డివిజన్ లో గల. డాక్టర్ చేరాల ఋషేంద్రం టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ నిత్యం డివిజన్ ప్రజలతో మమేకమై సేవలందిస్తున్నారు 2004 మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో ఓటమి చెందినారు అయినా కూడా డివిజన్ ప్రజలతో వెన్నంటూ ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నారు ఇది గమనించి బీఆర్ఎస్ పార్టీ చురుకుగా పనిచేస్తున్నాడని చేరాల ఋషేంద్రం ను 28వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ గా అధిష్టానం నిర్ణయం మేరకు రామగుండం మాజీ శాసనసభ్యులు మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరికంటి చందర్ వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని చేరాల ఋషేంద్రం కు అందించారు. అనంతరం

**డా//చేరాల ఋషేంద్రం మాట్లాడుతూ......**

నా నియామకానికి సహకరించిన డివిజన్ ప్రజలకు మరియు బీఆర్ఎస్ నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నారదాసు మారుతి మైస రమేష్ కొలుగోరి సాయి ( చింటూ) కళ్యాణ్ కల్వల సాగర్ నిట్టూరి రాజు తదితరులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులకు చట్ట ప్రకారం చర్యలు...



**జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**





**ఖమ్మం జూలై 20 అక్షరం న్యూస్**

అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 2020-21 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు. ఎర్రబొడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 2022-25 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు- తెలిపారు.ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తిలు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు- 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 10-7/2020, తేది. 17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు- ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీ-కి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే ఇలాంటి నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు-, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు.అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఖమ్మం జూలై 20 అక్షరం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ- లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.హైదారాబాద్ నారాయణగూడ మహిళా కళాశాల సమీపాన ఉన్న అమ్మ వారి ఆలయాన్ని ఆదివారం ఉదయం ఎంపీ రవిచంద్ర సందర్శించి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.అమ్మ వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్ర, రాష్ట్ర ప్రణాళిక కమిషన్ వైఎస్-ఛైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి,డీజీపీ డాక్టర్ జితేందర్ తదితరులకు అనిల్ కుమార్, రాజగోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలు సాదర స్వాగతం పలికారు.రవిచంద్ర, చిన్నారెడ్డి, జితేందర్ తదితర ప్రముఖులు అమ్మ వారికి కొబ్బరికాయలు కొట్టి,తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## 117వ బోనాల బ్రహ్మోత్సవాల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్‌లో జరుగుతున్న శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి 117వ వార్షిక బోనాల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, రథోత్సవం, శోభాయాత్రల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, అమ్మవారికి బోనం సమర్పించి ప్రజల శాంతి, ఆరోగ్యాన్ని కోరారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, “బోనాలు తెలంగాణ సంస్కృతి, సమైక్యతకు ప్రతీక” అని తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, “ఇలాంటి పండుగల్లో ప్రజలతో కలిసి ఉండడం నా బాధ్యత” అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు విజయవంతమైన నిర్వహణకు కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్ హరిబౌలిలో మహంకాళి బోనాల ఉత్సవాలకు హాజరైన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ నగరంలోని హరిబౌలిలో గల ప్రసిద్ధ శ్రీ అక్కన్న మాద న్న మహంకాళి దేవస్థానంలో ఆదివారం మహంకాళి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల కార్యక్రమాలు మేళతాళాల మధ్య భక్తిపూరిత వాతావరణంలో జరగాయి. జానపద కళలు, తూర్యనాదాలు ఆలయాన్ని ఉల్లాసభరితంగా మార్చాయి.ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రజల శాంతి, సుభిక్షం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. వారి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, దేవస్థానం అధికారులు కూడా ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ %-% “తెలంగాణ సంస్కృతిలో బోనాలు ప్రత్యేకత కలిగిన పండుగ. ఇలాంటి ఉత్సవాలు మన సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు పరిచయం చేసే వేదికలుగా నిలుస్తాయి” అని పేర్కొన్నారు.హరిబౌలిలో నిర్వహించిన ఈ బోనాల వేడుకలకు భక్తులు పెద్దఎత్తున రాజకీయ నాయకులు తదితరులు హాజరయ్యారు.

## డ్రంకన్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్...

44 కేసులు నమోదు

**ఖమ్మం జూలై 20 అక్షరం న్యూస్**

ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంకన్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేసినట్లు- ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 6 కార్లు, 2 ఆటోలు, 36 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు- గుర్తించి కేసులు నమోదు చేసినట్లు- తెలిపారు. అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని బైక్స్, రెండు సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

కావున వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్‌కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రవి, రాము, సాగర్, అమీర్ అలీ, వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# కమ్యూనిజం అజరామరం

- స్థానిక సమరంలో అవసరమైతే ఒంటరి పోరు
-ఖమ్మం కేంద్రంగా సీపీఐ శతజయంతి వేడుక
- ప్రపంచ దేశాల నుండి తరలిరానున్న కమ్యూనిస్టు యోధులు
- అంతా ప్రజలతో మమేకమై పనిచేద్దాం
- ఎమ్మెల్యే కూనంనేని




**చుంచుపల్లి, జులై 20 (అక్షరం న్యూస్):**
కమ్యూనిజం అజరామరమని, మనిషి మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఈ వందేళ్లపాటు- ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందని, రాబోయే వందేళ్ల కూడా అనునిత్యంప్రజాక్షేత్రంలోనే ఉంటామని సీపీఐ ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుఅన్నారు. చుంచుపల్లి మండల 8వ మహాసభ ఆదివారం ఎన్ కే నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.సభా ప్రాంగణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కగా, మహాసభ ప్రారంభ సూచికగా అరుణపతాకాన్ని కూనంనేని ఆవిష్కరించారు. సీహెచ్ మాధవరావు, పి. రామచందర్, ఐదావత్ సుగుణ, తోట రాజు, పొలమూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పుట్టిన పార్టీ సీపీఐ అని, అధికారం ఉన్నా లేకున్నా సమసమాజ స్థాపనే
ఏ-కై-క లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు- తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం కట్టు-బడి ప్రజలకు మేలు చేసేందుకు పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఇప్పుడున్న కొన్ని రాజకీయ పార్టీలు బూర్జువా పోకడలతో అటు-వారు ఇటు-వారు అటు- మారుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం చేసుకుంటే మంచిదన్నారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం చేసుకుంటే మంచిదన్నారు. తెప్పదాటిన తర్వాత దాన్ని తగులబెట్టే గుణం ఉన్నవారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇష్టాను సారంగా పొంగితే పొయ్యిపాలు కాక తప్పదన్నారు. ఇదే పరిస్థితి బీఆర్ఎస్ పార్టీకి పట్టిందని గుర్తు చేశారు. ఈ నెల 9న మోడి పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త బంద్ కు పిలుపునిస్తే 30 కోట్ల మంది రోడ్లమీదికి వచ్చారన్నారు. కేంద్రంలోని బీజేపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని, 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ హతమారుస్తున్నారని, మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. శాంతిచర్చలకు సిద్దమే అంటూ మావోయిస్టులు పలుమార్లు లేఖలు విడుదల చేసినప్పటికీ దానిని ప్రక్కకు నెట్టేసి అధికారం ఉందికదా అని నరహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటి-కై-నా శాంతిచర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వక వాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రాదని, దీనిని కూడా సిపిఐ మావోయిస్టు పార్టీ దృష్టిలో పెట్టు-కోవాలని సూచించారు. త్వరలో స్థానిక సమరం జరగనుందని, ఆనాటి పరిస్థితులను బట్టి ఒంటరి పోరు చేసేందు-కై-నా సిపిఐ వెనుకాడదని చెప్పారు. గ్రామగ్రామా పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కలిసికట్టు-గాపనిచేద్దామని పిలుపునిచ్చారు. సిపిఐ శతజయంతి వేడుక 2026 డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోతోందని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో కారుకూతలు కూసేవారికి
చూపిస్తామన్నారు. ఈ వేడుకకు ప్రపంచ దేశాల వ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులు తరలిరానున్నట్లు- కూనంనేని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, గనగల్ల వీరస్వామి, వై.ఉదయ్ భాస్కర్, గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, బోనోత్ గోవింద్, బరిగల సంపూర్ణ, రమణమూర్తి, శ్రీశైలం, యాంద్ర మహేష్, ఎస్. నాగేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, జకర్యా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కోసం ఎలుకల మందు తాగిన యువకుడు



**వైరా జూలై 20 (అక్షరం న్యూస్):**
వైరా మున్సిపాలిటీ- పరిధిలోని ఇందిరమ్మ ఇంటి కోసం ఓ యువకుడు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పి మోసం చేశారని ఆ యువకుడు ఆరోపిస్తున్నాడు. వైరా లోని 14 వ వార్డులో మేరీ ఇమాక్యూ లేట్ స్కూల్ సమీపంలో నివాసముంటు-న్న కట్ల నాగరాజు ఇందిరమ్మ ఇల్లు తమ కుటు-ంబాన్ని కేటాయించలేదని మనస్థాపంతో శనివారం రాత్రి వైరా ఎమ్మెల్యే కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటు- వద్ద నాగరాజు ఎలుకలు మందు సేవించి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు.నిరుపేద కుటు-ంబానికి చెందిన నాగరాజు తల్లి కట్ల శ్రావణి పేరుపై ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని నాయకులను అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే ఇందిరమ్మ ఇల్లు మంజూరు జాబితాలో తన తల్లి పేరు లేకపోవడంతో నాగరాజు మనస్థాపానికి గురయ్యాడు. అయితే ఎలుకల మందు తాగిన నాగరాజును కుటు-ంబ సభ్యులు వైరాలోనే ఓ ప్రైవేటు- ఆసుపత్రికి తరలించారు. వైరాలో ప్రైవేట్ ఆస్పత్రిలో ఆ యువకుడు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈనెల 5 తారీఖున నిరు పేదరాలైన తమ్మిశెట్టి లక్ష్మి అనే నిరుపేదలైన మహిళ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన విషయం విధితమే. కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలని వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే కేటాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.నాయకులు ప్రలోభాలకు లొంగకుండా నిరుపేదలైన మహిళలకు అర్హులకు గుర్తించి ఇల్లు కేటాయించాలని పలువురు కోరుకుంటు-న్నారు.

# శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి



**పాల్వంచ, జులై 20 (అక్షరం న్యూస్):**
మండల పరిధిలోని కేశవాపురం- జగన్నాధపురంధ గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లోఅమ్మ వారు శాఖాంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం ఆషాడమాసం లో అమ్మవారిని శాఖాంబరిదేవిగా అలంకరించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమ్మవారిని పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, దాతలు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాఖాంబరిదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారినే కాకుండా దేవాలయాన్ని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పూల మాలలతో అలంకరించడంతో దేవాలయం శోభాయమానంగా మారింది. ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఆదివారం సెలవు దినం సందర్భంగా జిల్లా నలుమూలాల నుండే కాక ఇతర జిల్లాల నుండి అదేవిధంగా భద్రాచలం వెళ్లే భక్తులు కూడా రావడంతో దేవాలయం కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు, బోనాలు, వాహన పూజలు చేయించుకుని తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్ల సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, శ్రీ భూక్యా గిరిప్రసాద్, శ్రీ చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ పర్యవేక్షించారు.

## మత సామరస్యానికి ప్రతీకలే ముస్లిం పండుగలు: కొత్వాల



**పాల్వంచ జులై 20 (అక్షరం న్యూస్):**
ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్, బక్రీద్, మొహర్రం పండుగలు మత సామరస్యానికి ప్రతికలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో గత పది రోజులుగా నిర్వహించిన ముస్లింల పండుగ కౌడిపీరీల మహోత్సవం ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పాత పాల్వంచ జండాలబజార్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కౌడిపీరీల ఉత్సవాల నిర్వాహకులు బాబుమీయ, అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గువ్వ వలి, జాకీర్, హఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మౌలాలి, పిల్లల ఆదినారాయణ, యాదయ్య, జానీ, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు.



-తూతక్క లింగన్నపేట గ్రామంలో ఘనంగా బోనాల సంబరాలు.



**ఏన్కూరు,జూలై 20,(అక్షరం న్యూస్):**
ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఊరూరా..గ్రామదేవతలకు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.గ్రామాలలో గ్రామ దేవతలకు బోనాలు అనగా గ్రామ ప్రజలు తమ గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో సమర్పించే ఒక పండుగ.బోనాలు అన గా నైవేద్యము..లేదా నైవేద్యం కోసం సిద్ధం చేసిన వంటకాలు.ఇది తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యంగా జరుపుకునే ఒక పండుగ.మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి.ఉదయాన్నే గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లికి..బొడ్రాయికి..ఆంజనేయస్వామికి..కట్ట మైస మ్మ తల్లికి మహిళలు..చిన్నారులు..పెద్ద ఎత్తున పాల్గొని నెత్తిపై నీళ్ల బిందెలను ఎ త్తుకొని ఊరేగింపుగా..మేళ తాళాలతో..కోలాట నృత్యాలతో జలాభిషేకం నిర్వహిం చారు.తూతక్క లింగన్నపేట గ్రామంలో మహిళలు సంప్రదాయ సిద్ధంగా కొత్త కుండ లను శుభ్ర పరచి పసుపు కుంకుమలతో అందంగా అలంకరించి తమ ఇళ్లలో పాలు పొంగిళ్లతో బెల్లం..బియ్యం..పాలు..పెరుగు..నెయ్యి వంటి పదార్థాలతో చేసిన బోనా లు తయారుచేసి నెత్తి మీద పెట్టు-కొని ఊరేగింపుగా శ్రీ కోదండ రామాలయం వద్దకు చేరుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి గ్రామస్తులు,మహిళలు ప్రత్యేక పూజా కా ర్యక్రమాలు నిర్వహించారు.ఆ గ్రామంలో రాజా గురుస్వామి ఆధ్వర్యంలో శివ సత్తు లచే శ్రీ కోదండ రామాలయం నుండి మహిళలు బోనాలతో బయలుదేరి మేళ తాళా లు..మంగళ వాయిద్యాల నడుమ..ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలోని బైపాస్ రోడ్డు మీదుగా గ్రామపంచాయతీ బజార్ నుండి ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొ ని..అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బో నాలు మహా ప్రసాదం సమర్పించారు.అక్కడ నుండి ఊరేగింపుగా మహిళలు బోనా లతో బయలుదేరి శివ సత్తుల విన్యాసాలతో..పూనకాలతో..సామూహికంగా బొడ్రా యి వద్దకు చేరుకొని..పసుపు కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి బోనాలు నైవే ద్యాలు సమర్పించారు.ఆ పక్కనే ఉన్నటు- వంటి ఆంజనేయ స్వామి గుడి వద్దకు వె ళ్లి మహిళలు గుడి చుట్టూ బోనాలు ఎత్తుకొని తిరుగుతూ స్వామివారికి..ప్రత్యేకపూ జలు నిర్వహించిన అనంతరం స్వామివారికి బోనం ఆగింపు చేశారు.అనంతరం ఆం జనేయస్వామి గుడి నుండి మహిళలు బయలుదేరి చెరువు కట్టపై ఉన్న కట్ట మైస మ్మ తల్లి వద్దకు చేరుకుని అమ్మవారి చుట్టూ తిరిగి..కొబ్బరికాయలు కొట్టి పసుపు.. కుంకుమ చల్లి..బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ బోనాలు సందర్భంగా శివ సత్తుల విన్యాసాలు..ప్రదర్శనలు..గ్రామస్తులను ఆకట్టు-కు న్నాయి.దీంతో గ్రామములో ఆధ్యాత్మిక వాతావరణము నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎల్లంకి లక్ష్మీ నరసయ్య,ఇ ల్లూరి ఆదినారాయణ,పాశం శ్రీనివాసరావు, లక్ష్మీ శెట్టి నాగయ్య,సింహాచలం,బీరెల్లి కృష్ణార్జున,జుజ్జూరి వెంకటేశ్వర్లు,మహిళలు, చిన్నారులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాఢ మాసం బోనాల జాతర

- మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు
-పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం, జులై 20 (అక్షరం న్యూస్):**
పట్టణంలోని బూడిద గడ్డ బస్తీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని ప్రతి ఏటా ఆనవాయితీగా శ్రీ మహంకాళి అమ్మవారికి బోనాలు అత్యంత ఘనంగా సమర్పించనున్న నేపథ్యంలో ఆలయ అర్చకులు నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాట్లు- చేశారు. కొత్తగూడెం పట్టణంతో పాటు- పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తరలివచ్చి శ్రీ మహంకాళి అమ్మవారికి బోనమెత్తారు. అర్చకులు విశిష్ట పూజలు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ పూజల్లో పాల్గొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను చక్కగా అలంకరించారు. పసుపు కుంకుమ పూలు, వేపాకులతో అలంకరించిదీపాలు వెలిగించి మట్టి కుండలో నైవేద్యం ఉంచి తలపై బోనం ఎత్తి డప్పు వాయిద్యాలతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. శివసత్తులు ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అన్నప్రసాద వితరణ గావించారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

నల్లబండ బోడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.
ప్రారంభించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.






**జూలూరుపాడు జూలై 20 (అక్షరం న్యూస్):**
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,డాక్టర్ సలహాల మేరకు వ్యాధి తగ్గేవరకు మందులు వాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని నల్లబండ బోడు గ్రామంలో జర్నలిస్టుల సంఘం,అమృత హాస్పటల్ వైద్యులు డాక్టర్ బాబురావు, రాజశేఖర్ అయ్యప్ప, డాక్టర్ స్రవంతి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా రోహిత్ రాజ్ మాట్లాడుతూ గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు- చేయటం అభినందనీయమన్నారు.గ్రామాల్లో ప్రజలందరూ కలసి మాట్లాడుకునే పరిస్థితులు తగ్గిపోతున్నాయని,రచ్చబండ సంస్కృతి కనుమరుగు అవుతుందని ఎస్పీ తెలిపారు.చిన్న చిన్న సమస్యలకు గొడవలు,ఘర్షణలకు దిగొద్దన్నారు.పోలీస్ స్టేషన్లకు పిర్యాదులు అందిన కౌన్సిలింగ్ చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు.పిల్లలను తప్పని సరిగా బడిలో చేర్పించాలన్నారు.చదువుకున్న నిరుద్యోగ యువతకు పట్టణాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రయత్నించాలని సూచించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారిని వైద్యులు పరీక్షించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి,ఎస్సై సిఐ శ్రీనివాస్, మెడికల్ డిస్ట్రిబ్యూటర్, కాకర్ల సంతాన వేణుగోపాల స్వామి చైర్మన్ డిల్లీ వెంకటేశ్వర్లు,జర్నలిస్టులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల సందర్భంగా ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ కుటుంబ దర్శనం.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 20(అక్షరం న్యూస్ ):-** హైదరాబాద్ ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళి నాయక్,వారి సతీమణి ఉమా మురళి నాయక్,కుటుంబ సమేతంగా లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఉమా మురళి నాయక్ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు.తర్వాత ఎమ్మెల్యే కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే డా. మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, మంచివర్షాలు కురిసి పాడి పంటలతో, ఆయురారోగ్యంతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను.ఇది నా మొదటి సారి లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని దర్శించడం నేను కోరుకున్నది జరిగితే భవిష్యత్తులో కూడా అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొని బంగారు బోనం సమర్పిస్తాను.అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.

## జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లావజ్జుల వంశీవిద్యానంద్

### -సివిల్ సొసైటీ ఫోరం కార్యవర్గ సభ్యులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 20 అక్షరం న్యూస్:**
జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లావజ్జుల వంశీవిద్యానంద్ అని సివిల్ సొసైటీ ఫోరం (సిఎస్ఎఫ్) కార్యవర్గ సభ్యులు ముచ్చకుర్తి చంద్ర మౌళి, లక్కం బిక్షపతి, వనం శివానందం, బల్ల శివశంకర్, తోట వేణు, ముదుతనపల్లి సారయ్య లు అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ని ఘనంగా శాలువాతో సన్మానించి చిత్రపటం అందచేశారు. ఈ సంధర్భంగా సివిల్ సొసైటీ ఫోరం (సిఎస్ఎఫ్) కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ జర్నలిజంలో నైతిక విలువలను అమలు చేస్తూ, మీడియాను ప్రజల సమస్యలపై స్పందించే ప్రాథమిక వేదికగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ చక్కటి ప్రమాణాలను నిలబెడుతోందన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌కు స్ఫూర్తిదాయక దారి చూపుతున్నారని ప్రశంసించారు.

## శతవాహన పూర్వ విద్యార్థుల మైత్రీ సమ్మేళనం



**రామగిరి,( పెద్దపెల్లి జిల్లా) జులై 20 అక్షరం న్యూస్:**
1996%-%97 బ్యాచ్ శతవాహన హై స్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆదివారం మండలంలోని సెంటినరీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో మైత్రీ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థి దశలో కలిసిన మిత్రులు సంవత్సరాల తరువాత మళ్లీ ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను మళ్లీ తలచుకున్నారు. ఈ సందర్భంగా అమిరిశెట్టి కుమార్, తాటి సతీష్, చిట్టె తిరుపతి, పుదరి శ్రీధర్, బోడిగే శ్రీధర్, బుస సూర్యప్రకాశ్, వినా, వనజ, సుజాత, హరిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులు శ్రీనివాస్, జిల్నరావు, రమేష్, రాజేందర్, చంద్రకిరణ్ హాజరై విద్యార్థులతో మధురస్మృతులను పంచుకున్నారు. పాఠశాల దశలోని అనుభవాలను మళ్లీ గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. సమ్మేళనాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.

## బోనమెత్తిన కలెక్టరేట్ కాలనీ, ఇంద్రనగర్

### జిల్లా కేంద్రం లో ఘనంగా బోనాల జాతర.

### శోభాయ మానంగా బోనాల ఊరేగింపు



**వికారాబాద్, జులై 20,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాలనీ, ఇంద్రనగర్ లో అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు నిర్వహించారు. తోట్ల ఎల్లమ్మ తల్లికి బోనాలు కలెక్టరేట్ కాలనీవాసులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాడ మాస బోనాల జాతర వేడుకల సందర్భంగా ఆలయంలో వెలసిన ఎల్లమ్మ తల్లికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు చేసి మధ్యాహ్నం మహిళా భక్తులు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చి, ఆలయంలో బోనాల ప్రదక్షిణాలు శోభాయామానంగా కనివిందు చేశాయి. ఇంద్ర నగర్ కాలనీ వాసులు భక్తి పారవస్యం తో బోనాలను ఎత్తుకొని ఇంద్రనగర్ నుంచి ఊరేగింపుగా రామాయగూడ రోడ్, అలంపల్లి రోడ్ నుంచి ఎంఆర్పి పెట్రోల్ బంకు వద్ద ఉన్న అమ్మవారికి బోనాల సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పోతరాజు విన్యాసాల నడుమ డప్పుల చప్పుల్లతో అమ్మవారికి కాలనీవాసులు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కాలనీవాసులు, ఇంద్రనగర్ కాలనీవాసులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, శేఖర్ గౌడ్ ప్రశాంత్ గౌడ్, బోండాల శ్రీనివాస్ రంగరాజు ప్రవీణ్ గౌడ్, వసంత్ నాగరాజు వడ్ల ప్రవీణ్ మహేష్ శివకుమార్ శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు



# ఎన్టిపిసి తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్‌కు ఎఫ్ జి డి నిర్మాణం లేనట్టే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులతో తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ను రెండవ దశలో నిర్మించే 800 మెగావాట్ల మూడు యూనిట్లకు ఎఫ్జిడి యూనిట్ల ఏర్పాటు రద్దయినట్టు తెలిసింది. ఈ మేరకు ఎన్టిపిసి సంస్థ నిర్మాణ టెండర్లు స్వీకరించిన సంస్థలకు (బిహెచ్ఇఎల్ లాంటివి) అవసరం లేదని లేఖ రాసింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో వాయు కాలుష్య నియంత్రణ కోసం అమలవుతున్న ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జీడి) వ్యవస్థల అవసరం ఇకపై లేదని ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వాతావరణం లోకి వెళ్లే సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గారాలను నియంత్రించేందుకు కేంద్రం 2015లో ఈ యంత్రాలను తప్పనిసరి చేసింది. 2022 నాటికల్లా అన్ని 25 సంవత్సరాలు నిండిన థర్మల్ యూనిట్లను మూసివేయాలని కొత్తగా ఏర్పాటు చేసిన వాటికి ఎఫ్జిడి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలు సక్రమంగా అమలు కాలేదు. పాత యూనిట్లను మూసి వేయకుండా కొన్ని సంస్థలు ఇన్నోవేషన్ చేశాయి. రామగుండం ఎన్టిపిసి లో పాత యూనిట్లన్నింటికీ ఎఫ్ జి డి సిస్టం ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ లోని 800 మెగావాట్ల రెండు యూనిట్ల కూడా ఎఫ్జిడి ప్లాంట్ ను నిర్మించారు.

ఈ నేపథ్యంలో ఎన్టీపీసీ సంస్థ నిర్మాణ దశలో ఉన్న అనేక విద్యుత్ ప్రాజెక్టులపై ప్రభావం పడనుంది. ఇప్పటికే తెలంగాణ–2, అలరా–2, సింగ్రౌలి–3, సిపాట్–3, దాద్రి–2 వంటి స్థలాల్లో స్థాపనకు ముందుకు వెళ్లిన యూనిట్లపై పనులు ఆగిపోయే అవకాశం కనిపిస్తోంది.. ఈ లెక్కన ఎన్టీపీసీ నిర్మాణ దశలో ఉన్న దాదాపు 7,000 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లకు ఎఫ్‌జీడి ఏర్పాటుకు సుమారు రూ. 5,600 నుండి 7,000 కోట్లు వ్యయం అయ్యేది.ఈ ఉత్తర్వులతో ఆ వ్యవస్థల అవసరం లేకుండా పోవడంతో ఎన్టీపీసీకి పెద్ద మొత్తంలో భారం తగ్గే అవకాశం ఉంది. వేల కోట్ల రూపాయలు మిగిలే అవకాశం ఏర్పడింది. దీనివల్ల ప్రభుత్వం నిధుల వినియోగాన్ని ఇతర అభివృద్ధి కార్యక్రమాలవైపు మళ్లించే అవకాశముంది.భారత హేవీ ఎలక్ట్రికల్స్ సంస్థపై ప్రభావంఈ మార్పులు భారత్ హేవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భారత విద్యుత్ పరికరాల సంస్థ)పై ప్రతికూల ప్రభావం చూపనున్నాయి. ఎందుకంటే ఈ సంస్థే అనేక ప్రాజెక్టులకు ఎఫ్‌జీడి యూనిట్లను తయారుచేయాల్సిన బాధ్యతను తీసుకుంది. ఇప్పటికే నిర్మించిన కొన్ని యూనిట్లు వినియోగించకుండా నిలిపివేయబడ్డాయి.ఇటువంటి వ్యవస్థలు గాలిలో విషపూరిత వాయువుల ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ మార్పుతో వాయు కాలుష్యంపై ప్రభావం పడే అవకాశముండటం వల్ల పర్యావరణ శాఖల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

### - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జులై 20,అక్షరం న్యూస్.**





పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని ఎమ్మెల్యే విజయ రామారావు అన్నారు. మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఆధివారం రోజు పలు సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. అనంతరం ఇందిరమ్మ గృహాలకు భూమి పూజలు చేసి ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పట్టా పత్రాలను అందించారు. ఈ సంధర్భంగా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామని, అన్నారు. గ్రామ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందించారు. రైతులకు రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, , సన్న వడ్లకు రూ. 500 ల చొప్పున బోనస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లతోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నెరవేర్చుమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తుందని, రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళ గ్రూపులకు పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో జిల్లా డైరెక్టర్ గర్రెపల్లి చైర్మన్ కల్లేపల్లి జానీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దన్ నాయక్ దామోదర్, రావు, పన్నాల రాములు, చిలుక సతీష్, పులి వెంకటేశం గౌడ్, గణేష్, బండారి రమేష్, సత్యనారాయణ, తిరుమల్ రావు, చక్రపాణి, అమిది శెట్టి రాజలింగం, ఎంపీ ఓ సమ్మిరెడ్డి, లతోపాటు డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై

# ఇక పోరాటాలకు సిద్ధం

### -రాష్ట్రంలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాలి --కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి -- ప్రజా సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలి -ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జులై 20 అక్షరం న్యూస్:**
రాష్ట్రంలో ఇక జర్నలిస్టుల సమస్యలపై ఇక పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాల సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై ప్రత్యేక జీవో తీయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఇంటి స్థలాల కోసం కార్యాచరణ కోసం ఎమ్మెల్యేలకు, కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయాలని, ప్రభుత్వ అక్రిడేషన్ కార్డుల మంజూరు కు జీవో వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం టోల్ గేట్ వద్ద ఉచిత వాహన పాస్ ను కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు జర్నలిస్ట్ లకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల పై రాయితీ అయ్యేలా జీవో విడుదల చేయాలనీ, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, ప్రెస్ క్లబ్ లు లేని చోట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యూనియన్ భవన నిర్మాణానికి స్థల సేకరణ కు వినతి పత్రాలు అందించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం పై తీర్మానం చేయడం జరిగింది. అనంతరం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమావేశం విజయవంతం చేసినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్, టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, రాష్ట్ర మహిళ్ల సభ్యులు సామల హరికృష్ణ, రాష్ట్ర సభ్యులు టికె.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, కోశాధికారి తగరం రాజు లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, జిల్లా సహాయకార్యదర్శిలు జ్యోతుల ప్రవీణ్, జబ్బార్ ఖాన్, ఈసి మెంబర్లు చింతం కిరణ్ కుమార్, గాదె బాలు, గసిగంటి రవీందర్, మల్యాల రమేష్, పాత్రికేయులు పివీరావు, బండ సాయి శంకర్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధు, సూత్రం శ్రీధర్, నల్లూరి లింగయ్య, మల్యాల రమేష్, ఉట్ల తిరుపతి రెడ్డి, ఏకు రవీందర్, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, గాజు రఘుపతి, ఇండ్ల అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణలో ఆషాఢ మాసం లో జరిగే పవిత్ర బోనాల పండుగను మల్కాపూర్ గ్రామంలో ఆదివారం ఆదరాభిమానాలతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక సాయిరాం కాలనీ, రామయ్యపల్లి, శ్రీనగర్ కాలనీల వాసులు సమిష్టిగా పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పోచమ్మ అమ్మవారి పీఠంపై ప్రత్యేక పూజలు, శోభాయాత్రలు, భక్తుల కోలాహలం గ్రామాన్ని ఉత్సవమయంగా మార్చాయి. మహిళలు బోనాలు మోస్తూ, దారిపొడవునా జానపద గీతాలతో భక్తి భావాన్ని వ్యక్తపరిచారు. యువత డప్పులు, బజాలు వాయిస్తూ ఊరేగింపులో ఉత్సాహాన్ని నింపారు. పెద్దలు సాంప్రదాయానుసారంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. గిరిజన సంప్రదాయాలను, గ్రామ దేవతల ఆరాధనను ఈ పండుగ వెలుగులోకి తీసుకువస్తుంది. మహిళలు బోనాలు మోసి అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకోవడం, భద్రత, ఆరోగ్యానికై ప్రార్థనలు చేయడం ఈ పండుగలో ముఖ్యాంశాలు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఒకతాటిపై నిలిచిన మానవ విలువలు, భక్తి, సమాజ బంధాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం సాగింది.

## మేడిపల్లి గ్రామంలో రజక సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మేడిపల్లి గ్రామంలో రజక సేవ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాలు, రజక కుల దైవం మడేలేశ్వర స్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మేడిపల్లి గ్రామంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయం, మడేలేశ్వరాలయం కు చేరుకొని బోనాలను, నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మడిపల్లి మల్లేష్ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి పట్టణ రజక సేవ సంఘం అధ్యక్షులు పూసాల శ్రీనివాస్ మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి మల్లేష్, పొటాల మల్లేష్, అభిషేక్, రజక సంఘం కుల బాంధవులు నస్పూరి శ్రీనివాస్, నస్పూరి భూమయ్య, నస్పూరి గోపాల్, పారుపల్లి వెంకటేష్, దొడ్డిపట్ల పోశం, కొత్తకొండ లక్ష్మణ్, పూసల సత్యనారాయణ, దొడ్డిపట్ల బాపన్న, పారుపల్లి రాజయ్య, కొత్తకొండ లక్ష్మణ్, పెనుగొండ సత్తయ్య, జనగామ శంకర్, నస్పూరి కోటేష్, పెనుగొండ గణేష్, నస్పూరి చిన్న రాజయ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్‌ల గౌరవ అధ్యక్షులుగా గంట సంజీవరెడ్డి ఎన్నిక



**మహబూబాబాద్ /కేసముద్రం/జూలై 20(అక్షరం న్యూస్):-**
నర్సంపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ ల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి. ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ ల గౌరవ అధ్యక్షుడిగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన గంట సంజీవరెడ్డి ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్లు పాల్గొన్నారు.

# జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

## మట్టి చేతుల్లో- దేశ ప్రేమ హృదయాల్లో.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడు మండలం/సారపాక.అక్షరం న్యూస్/ జూలై 20:**
బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక గ్రామంలో జమాత్ ఇ ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా జమాత్ ఇ ఇస్లామి హింద్ సభ్యులు మాట్లాడుతూమట్టి చేతుల్లో దేశ ప్రేమ హృదయాల్లో అనే నినాదంతో భారత దేశంలోనిప్రతి బిడ్డ ఒక చెట్టు నాటాలి అనే ముఖ్య ఉద్దేశంతో జమాత్ ఇ ఇస్లామీ హింద్ పిల్లలలో సృజనాత్మకతకై ఒక పెద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు, చిన్నారుల కోసం చిన్నారుల ద్వారాపెద్దల సంరక్షణలో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలోఇస్లామిక్ విలువలతో పాటు దేశ ప్రేమ, దేశ సేవ ,సామాజిక విలువలతో పాటు చైతన్యం, నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్దాలన్నారు,పిల్లల అభివృద్ధే లక్ష్యంగా జే ఐ హెచ్ ఒక మహత్తర మిషను చేపట్టిందని "మట్టి చేతుల్లో.. దేశ ప్రేమ హృదయాల్లో " అనే నినాదం తో దేశవ్యాప్త ఉద్యమాన్ని జూన్ 25 నుంచి జూలై 25 వరకు ప్రారంభించిందని దీని లక్ష్యం 10 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణా బాధ్యతలు చిన్నారులకు అప్పగించడంతో భారతదేశాన్ని ఆకుపచ్చగా ఆహ్లాదకరంగా మార్చడం మరియు చెట్లను జాగ్రత్తగా చూసుకోవడం వలన ప్రకృతి పట్ల ప్రేమ పర్యావరణ సేవ బాధ్యత బాల్యము నుండే వెలువడాలని ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశం అన్నారు భూమిపై మంచి పౌరులుగా ఉండటానికి ఇది మనకు మంచి అవకాశం ఈ కార్యక్రమం చేయడానికి గల కారణం, భూమి వేడెక్కుతోంది చెట్లు నరకటం వలన అడవులు తగ్గి స్వచ్ఛమైన గాలి వీచడం లేదు చెట్లు నాటడం ద్వారా మన పిల్లలు భవిష్యత్తుకు కూడా సహాయం చేయగలరని జే ఐ హెచ్ నమ్ముతుంది. ఈ ఉద్యమంలో మనం మన పాఠశాల తోపాటు ఇంటి దగ్గర కూడా ఒక చెట్టును నాటాలన్నారుమొక్కలు చెట్ల ద్వారా మనకు కలిగే ప్రయోజనాలు పిల్లలకు వివరించారుమనిషి ఈ ధరిత్రిపై అడుగు పెట్టకముందే ఆ దైవం ఈ ప్రపంచాన్ని ఎన్నో రకాల వృక్ష జాతులతో అలంకరించాడు.మరికాసేపట్లో ఈ ప్రపంచం అంతమైపోతుంది అని తెలిసినప్పటికీ మీ చేతిలో మొక్క ఉండే దానిని నాటండని అన్నారు.నీడవెచ్చే చెట్ల క్రింద మలమూత్రాలు చేయడాన్ని ప్రకర్ష ప్రవక్త తీవ్రంగా ఖండించారని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటిసి పిఎస్పిడి మహిళా వైద్యాధికారి అమృత జమాత్ ఇ ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు రుబినా,మస్రత్ , రఫత్,వాసిఫా,పర్వీన్,రజియా బేగం,హాజీ బేగం,తస్లీమా భాను, సఫియా,కరిష్మా మరియు జమాత్ ఇ ఇస్లామి హింద్ సారపాక సభ్యులు జహీర్ పాషా, షేక్ అబ్దుల్ సలీం,జహూర్ పాషా,సైదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 న విద్యా సంస్థల బంద్ ను విజయ వంతం చేయండి - ఎస్ ఎఫ్ ఐ

**ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం**

**ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బంది గా అమలు చేయాలి**

**ప్రభుత్వ పాఠశాల కలశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ దామెర కిరణ్**

**వికారాబాద్, జులై 20,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలోఆదివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కిరణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23 వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు,లిజిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా అధ్యక్షుడు రాజులి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఉన్న ప్రేమ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలపై ప్రభుత్వానికి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరికివారు వారి ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ వస్తువు లు సైతం పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందని, జులై 23 న జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అనిల్,జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ అభిషేక్, శ్రీధర్ సిద్దు రేహాన్ చరణ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు




## వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డ్వాక్రా మహిళలకు ఫర్నిచర్ అందజేసిన మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి




**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 20(అక్షరం న్యూస్ ):-**
కల్వల,అన్నారం గ్రామాలకు సంబంధించిన డ్వాక్రా మహిళలకు ఫర్నిచర్ ను వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ఆదివారం అందించడం జరిగింది.మండలంలోని డ్వాక్రా సంఘాలకు ఏమైనా సౌకర్యాలను గాని వసతులను నూతన భవనాలను గాని వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించే బాధ్యతను తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మందాటి కళావతి,మూల లావణ్య,గంట కవిత,జల్లె రజిత, కొయ్యగూరి కవిత, కొమ్మాల పద్మ,గంట పుష్పలత, గాడి పెల్లి ప్రమీల, పెద్ద గాని సుజాత,పెదగాని మీనా,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల ఎల్లా గౌడ్,గంట బాలకృష్ణారెడ్డి, ఘంట రామ్మోహన్ రెడ్డి, కొమ్మాల జయేందర్ రెడ్డి, సామల చందు,అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు పృద్వి, మండల కాంగ్రెస్ నాయకులు వాసు,భూక్యా రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్‌ను పరామర్శించిన కర్ర సంజీవరెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి జూలై 20(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం శానగొండ గ్రామంలో సీనియర్ రిపోర్టర్ శ్రీరాముల కొమరయ్య తల్లి అనారోగ్యం తో మృతి చెందంతో బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు పోత్కపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆళ్ల శంకర్ రెడ్డి కుటుంబాన్ని మరియు గ్రామంలో మరో కుటుంబంలో తీవ్ర విష జ్వరంతో బాధపడుతున్న వారిని కూడా పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా చనిపోయిన కుటుంబ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి భరోసా కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి
ఈ కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ బిజెపి జిల్లా చౌదరి మహేందర్. బిజెపి సీనియర్ నాయకులు పుల్ల సదయ్య . సిరిసేటి వీరస్వామి అనిల్ రావు కొల్లూరి కుమార్ సూర్యనారాయణ సంపత్ రావు రాజేశ్వర్ రావు సాయిలు మధునయా.. శంకర్ తిరుపతి కిషన్ తదితరులు పాల్గొన్నారు



# మందుబాటులు బీ కేర్‌ఫుల్..



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**
నగరంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడమేనని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడిపే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహిస్తున్నారు.
నగరంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే బుధవారం హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్? ప్రాంతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో నగర ట్రాఫిక్ జాయింట్? సీపీ జోయల్ డేవిస్ సైతం పాల్గొని డ్రంక్ అండ్ డ్రైవ్‌లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, మందుబాబులను పట్టుకునేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రమాదాల నివారణకు చర్యలు..డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో నగరవాసులు ఉన్నారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యల కారణంగా రాత్రి పూటల్లో ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ కొందరు పగటి పూట కూడా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని ఆయన వివరించారు. అయితే, గత జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి పట్టుబడ్డారని ఆయన తెలిపారు ఇదొక్కటే కాదు ఇలా మొత్తం 35 మంది పాఠశాల బస్సు డ్రైవర్లు ఈ తనిఖీల్లో పట్టుబడటం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన వివరించారు.ఈ క్రమంలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతోనే డేటైంలో కూడా ఈ తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా.. వాహనాల రద్దీ తక్కువగా ఉండే ప్రాంతాల్లో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఇలాంటి కేసులను తగ్గించేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపడతామన్నారు.మైనర్లు డ్రైవింగ్‌లో దొరికితే.. 25 ఏళ్ల వరకు నోలైసెన్స్.. మరోవైపు మైనర్?లు డ్రంక్ ఎండ్ డ్రైవ్?లో పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్?పై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ఆయన తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా ఇప్పటి వరకు సుమారు 4,500 మైనర్ డ్రైవింగ్ కేసులను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. 2,800 వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఆర్టీవో అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. 863 వాహనాల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశామన్నారు. మైనర్ డ్రైవింగ్?లో పట్టుబడితే వాళ్లకు 25 ఏళ్ల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో ఇప్పటివరకు సుమారు 30వేల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని.. అందులో వెయ్యి మందికి పైగా జైలుకి వెళ్లి వచ్చారని ట్రాఫిక్ సీపీ వెల్లడించారు.

# జూలై 23 వరకు పాఠశాలలకు సెలవు!



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**
ప్రధాన మతపరమైన ఉత్సవాల కారణంగా ఉత్తరప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో పాఠశాలలు ఈ వారం మూసి ఉండనున్నాయి. కన్వర్ యాత్రకు యుపి జిల్లాలు వారం రోజుల సెలవు ప్రకటించగా, బోనాలు పండుగ కోసం తెలంగాణ పాఠశాలలకు జూలై 21న ఒక రోజు సెలవు ఇవ్వనున్నారు.దేశవ్యాప్తంగా మతపరమైన వేడుకలు ఊపందుకుంటు న్నందున, ఉత్తరప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో పాఠశాలలు ఉత్సవాలకు అనుగుణంగా సెలవు ప్రకటించనున్నారు.కన్వర్ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో వారం రోజుల పాటు పాఠశాలల మూసివేతకు దారితీసింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్, ముజఫర్‌నగర్, బదౌన్, బరేలీ, వారణాసి సహా పలు జిల్లాలు జూలై 16 నుండి జూలై 23 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. శివుని కోసం పవిత్ర గంగా జలాన్ని మోసుకెళ్లే కన్వారియాలు అని పిలువబడే లక్షలాది మంది భక్తులను ఆకర్షించే నెల రోజుల మతపరమైన తీర్థయాత్ర అయిన వార్షిక కన్వర్ యాత్ర నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ పొరపాట్లు చేస్తే ఫాస్టాగ్‌లు బ్లాక్‌లిస్ట్‌లోకి.. సంచలన నిర్ణయం ముందస్తుగా పాఠశాలలకు సెలవు:యాత్ర సమయంలో భారీ జనసందోహం, ట్రాఫిక్ అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా జూలై 23న సావన్ శివరాత్రి కావడంతో, స్థానిక పరిపాలనా సంస్థలు అంతరాయం కలగకుండా, భద్రతను నిర్ధారించడానికి పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ముందస్తుగా మూసివేస్తున్నాయి. మీరట్‌లో జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వికె సింగ్ యుపీ బోర్డు, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇలతో అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలలను జూలై 23 వరకు మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ఆదేశాన్ని ఉల్లంఘించే ఏ సంస్థపైనా కఠిన చర్యలు తీసుకుంటామని పరిపాలన హెచ్చరించింది. ముజఫర్ నగర్‌లో కూడా ఇలాంటి చర్యలు తీసుకున్నారు. అక్కడ జిల్లా మేజిస్ట్రేట్ అరవింద్ మల్లప్ప బంగారి, రాజేష్ కుమార్‌తో కలిసి కౌన్సిల్, సెకండరీ, టెక్నికల్ బోర్డుల పరిధిలోని అన్ని విద్యా సంస్థలను మూసివేయాలని ఆదేశించాలని నోటీసు జరీ చేశారు.తెలంగాణలో పాఠశాలలు బంద్:ఇదిలా ఉండగా, తెలంగాణలో ఉత్సాహంగా జరిగే బోనాలు పండుగను పురస్కరించుకుని హైదరాబాద్, సికింద్రాబాద్, చుట్టుపక్కల జిల్లాల్లోని పాఠశాలలకు జూలై 21 సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించింది.బోనాలు అనేది మహాకాళి దేవికి అంకితం చేయబడిన ఒక ముఖ్యమైన ప్రాంతీయ ఉత్సవం. దీనిని సాంప్రదాయ నైవేద్యాలు, జానపద సంగీతం, విస్తృతమైన ఆలయ ఊరేగింపులతో జరుపుకుంటారు. మహిళలు అలంకరించబడిన ఆహార కుండలను బోనం అని పిలుస్తారు. ఈ ఆచారంలో భాగంగా దేవాలయాలకు తీసుకువెళతారు. సాధారణంగా జూలైలో జరిగే ఈ పండుగ విస్తృతంగా పాల్గొంటుంది. సాంస్కృతిక వేడుకల్లో సమాజాలు పూర్తిగా పాల్గొనడానికి అధికారులు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

# ఉద్యోగం వదిలి వచ్చి పెళ్లైన వ్యక్తితో కూతురు ప్రేమాయణం..



ఒంగోలులో దారుణం చోటు చేసుకుంది. కట్టు తప్పిన కన్నకూతుర్ని క్షణికావేశంలో తల్లిదండ్రులు గొంతునులిమి చంపేశారు. అనంతరం తేరుకున్న తల్లిదండ్రులు జరిగిన ఘోరానికి కన్నీటి పర్యంతమయ్యారు. అనుకోకుండా జరిగిన ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు కూతురు ఆత్మహత్య చేసుకుందని నమ్మబలికారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు విస్తుగొలిపే విషయాలు తెలిశాయి. అప్పటికే వివాహమైన వ్యక్తితో సంబంధం పెట్టుకున్న తమ కూతుర్ని మందలించినా ఫలితం లేకపోవడంతో ఆవేశంలో గొంతునులిమితే అది కాస్తా మరణానికి దారితీసిందని తల్లిదండ్రులు పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డులోని జర్నలిస్ట్ కాలనీ 1వ లైన్‌లో కన్న కూతుర్ని తల్లిదండ్రులు గొంతునులిమి చంపేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 15వ తేదిన రాత్రి పది గంటల సమయంలో ఈ దారుణం చోటు చేసుకుంది. అనంతరం తమ కూతురు ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించి విఫలమయ్యారు. పోలీసుల విచారణలో తామే కూతురి గొంతునులిమి హత్య చేసినట్టు తల్లిదండ్రులు ఒప్పుకున్నట్టు ఒంగోలు తాలూకా సిఐ విజయ్‌కృష్ణ తెలిపారు.
పెళ్లైన వ్యక్తితో కూతురు ప్రేమాయనం.. నివాసం ఉంటున్న పల్నాటి రమేష్, లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురికి పెళ్ళి చేశారు. చిన్న కుమార్తె 23 ఏళ్ళ అనూష డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు సంస్థలో కొన్నాళ్ళు ఉద్యోగం చేసింది. కొంతకాలంగా తల్లిదండ్రులతో కలిసి ఇంటి దగ్గరే ఉంటోంది. ఈ క్రమంలో ఎదురింట్లో ఉంటున్న ఓ పెళ్ళైన వ్యక్తితో ప్రేమలో పడింది. ఇది తెలుసుకున్న తల్లిదండ్రులు అనూషను మందలించారు. పెళ్లైన వ్యక్తిని తమ కూతురి జోలికి రావద్దంటూ హెచ్చరించారు. అయినా అనూష అదే వ్యక్తిని తిరిగి కలుసుకుంటుందని తెలుసుకుని ఈనెల 15వ తేది రాత్రి 10 గంటల సమయంలో మందలించారు. ఈ క్రమంలో అనూషకు తల్లిదండ్రులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు క్షణికావేశానికి గురై అనూష గొంతు నులిమారు. ఈ పెనుగులాటలో అనూష ఊపిరి ఆగిపోయింది. ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం. కూతురు చనిపోవడంతో భయపడిపోయిన తల్లిదండ్రులు అనూష ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించారు. అదేరోజు రాత్రి 11 గంటలకు చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకున్నట్టు వేలాడదీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కూతురి మరణంపై తల్లిదండ్రులు పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో లోతుగా దర్యాప్తు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల విచారణలో తామే గొంతునులిమి తమ కూతురిని చంపినట్టు తల్లిదండ్రులు ఒప్పుకున్నారని ఒంగోలు తాలూకా సిఐ విజయ్‌కృష్ణ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రియాంకా గాంధీ భర్తకు ఈడీ షాక్.. కేసులో రాబర్ట్ వాద్రాపై ఛార్జ్‌షీట్ దాఖలు..



**న్యూఢిల్లీ- అక్షరం న్యూస్:**
కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఈడీ షాక్ ఇచ్చింది. గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలుసార్లు వాద్రాను విచారించిన ఈడీ.. ఎట్టకేలకు ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఈ ఛార్జ్‌షీట్ దాఖలైంది. వాద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని వేరే సంస్థ నుంచి కేవలం 7.5 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు రూ.58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అక్రమ మార్గంలో రాబర్ట్ వాద్రా 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు ఆయన్ని ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. 2012లో అశోక్ ఖేమ్కా అనే ఆఫీసర్ ఆ ల్యాండ్ మ్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ కేసుకు సంబంధించి 2018లో వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు అప్పటి హర్యానా సీఎం భూపేందర్ సింగ్ హుడా సహా డీఎల్ఎఫ్ కంపెనీలను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఈ కేసును కక్షపూరితంగా పెట్టారని.. భూమికి సంబంధించి ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని వాద్రా చెప్పారు. గాంధీ కుటుంబ వ్యక్తిని కావడం వల్లే అక్రమకేసును నమోదు చేశారని ఆరోపించారు.

# ఇంట్లో స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజులోనే రూ. 1 లక్ష 70 వేల విద్యుత్ బిల్లు..



సాధారణంగా ఎవరైనా కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసుకున్నప్పుడు దాదాపు నెల రోజుల తర్వాత బిల్లు వస్తుంది. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ వీడియోలో ఒక వ్యక్తి కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజు తర్వాత తనకు వచ్చిన విద్యుత్ బిల్లును చూసి నివ్వెరపోతున్నారు. విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన మరుసటి రోజు బిల్లు రావడమేంటని ఆశ్చర్యపోతున్నారు. ఆ బిల్లు ఎంతో తెలుసా? అక్షరాల రూ.1.70 లక్షలు. ఆ వ్యక్తి తనకు వచ్చిన విద్యుత్ బిల్లు వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయగా, తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.
మీటర్ అమర్చిన మరుసటి రోజే రూ.1.70 లక్షల బిల్లు:విద్యుత్ బిల్లులకు సంబంధించి సోషల్ మీడియాలో ఇలాంటి అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. అక్కడ ప్రజలు అధిక ఛార్జింగ్ గురించి ఫిర్యాదు చేస్తున్నారు. కానీ ఈ రోజుల్లో వైరల్ అవుతున్న వీడియో చూసిన తర్వాత ఇది అధిక ఛార్జింగ్ కంటే మరి ఎక్కువ. వేలల్లో కాదు.. లక్షల్లో బిల్లు రావడం షాక్‌కు గురి చేసిందని సదరు ఇంటి యజమాని చెబుతున్నాడు.

# తుపాకులతో హాస్పిటల్‌లోకి చొరబడిన ఐదుగురు వ్యక్తులు..

బీహార్‌లో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. పాట్నాలో పరాస్ ఆస్పత్రిలోకి చొరబడిని ఐదుగురు వ్యక్తుల గ్యాంగ్ హాస్పిట్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని దారుణంగా కాల్చి చంపారు. మృతుడు బక్సర్ జిల్లాకు చెందిన చందన్ మిశ్రా ఇటీవలై జైలు నుంచి బెయిల్‌పై విడుదలై హాస్పిట్‌లో చికిత్స పొందుతుండగా హత్యకు గురయ్యాడు.వరుస హత్యలతో అట్టుడుకుతున్న బిహార్‌లో మరో మర్డర్ జరిగింది. రాజధాని పాట్నా లోని పారస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్యాంగ్‌స్టర్ చందన్ మిశ్రాను ప్రత్యర్థులు కాల్చిచంపారు. ఐదుగురు దుండగులు,ఐదు తుపాకులు , 50 సెకన్లలో చందన్ మిశ్రాను కాల్చి చంపి పరారయ్యారు. బక్సర్ జిల్లాకు చెందిన మాఫియా డాన్ చందన్ మిశ్రాపై 10 మర్డర్ కేసులు ఉన్నాయి. పారస్ ఆస్పత్రి %×జఖ%లో చికిత్స పొందుతున్న చందన్‌ను ఐదుగురు ప్రత్యర్థులు కాల్చి చంపారు.కాల్పుల దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి.17 రోజుల్లో బిహార్‌లో 46 హత్యలు జరగడం తీవ్ర సంచలనం రేపుతోంది. ఆస్పత్రి లోని రూమ్ నెంబర్ 209లో ఈ మర్డర్ జరిగింది. బాగల్పూర్ జైల్లో ఉన్న చందన్ మిశ్రాను చికిత్స కోసం కొద్దిరోజుల క్రితం ఆస్పత్రికి తరలించారు. బీజేపీ నేతల గోపాల్ ఖేమ్కాతో పాటు పలువురిని కాల్పి చంపిన ఘటనలు బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని నితీష్ సర్కార్‌పై విపక్షం మండిపడుతోంది. సినిమా స్లయిల్లో గ్యాంగ్‌స్టర్ చందన్‌మిశ్రా మర్డర్ జరిగింది. తాపీగా ఒకరి తరువాత ఒకరు షూటర్స్ ఆస్పత్రి లోని %×జఖ%లో ఉన్న రూమ్ నెంబర్ 209కి వచ్చారు. చందన్ మిశ్రాపై బుల్లెట్ల వర్షం కురిపించారు. బిహార్ జంగిల్‌రాజ్‌లా మారిందని ఆర్జేడీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. చందన్ మిశ్రా ఎన్నోహత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నారని పోలీసులు వెల్లడించారు.





# మొక్కజొన్న పీచును పడేయకండి.. విషయాలు తెలిస్తే పీచును దాచి పెట్టుకుంటారు..

మొక్క జొన్నలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఒకప్పుడు ఇవి కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి సీజన్‌లోనూ అందుబాటులో ఉంటున్నాయి. మొక్కజొన్నలను చాలా మంది ఉడకబెట్టి లేదా కాల్చి తింటారు. ఎలా తిన్నా కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలను ఒలిచిన తరువాత కంకులను పడేస్తారు. కానీ వాటికి ఉండే పీచు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అమెరికా, చైనా సంప్రదాయ వైద్య విధానంలో మొక్కజొన్న పీచును కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలతోపాటు ఔషధ విలువలు కూడా ఉంటాయి. మొక్క జొన్న పీచు వల్ల మనకు కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఆర్థరైటిస్ నొప్పులకు..మొక్కజొన్న పీచులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, స్టెరాల్స్, సాపోనిన్స్, అల్లన్‌టోయిన్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మొక్క జొన్న పీచులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పీచులో ఉండే మెగ్నీషియం వాపులను, నొప్పులను తగ్గిస్తుంది. అందువల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

డయాబెటిస్ తగ్గేందుకు..మొక్కజొన్న పీచు వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. క్లోమ గ్రంథిలో డ్యామేజ్ అయిన బీటా కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం తరచూ మొక్కజొన్న పీచును తీసుకోవడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తేల్చారు. అయితే పీచును నేరుగా తినలేరు కనుక దీన్ని నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. ఈ పీచు సహజసిద్ధమైన డైయురెటిక్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలో అదనంగా ఉన్న ద్రవాలను బయటకు పంపుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పీచు ఎంతో మేలు చేస్తుంది.

మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు..మొక్కజొన్న పీచు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గిస్తుంది. మూత్రాశయం, జననావయవాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ చేరకుండా చూస్తుంది. మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉన్నవారు మొక్క జొన్న పీచు వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ కషాయం ఎంతగానో పనిచేస్తుంది. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు ఈ పీచును ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా మొక్కజొన్న పీచుతో అనేక లాభాలను పొందవచ్చు.

# 70శాతం ముస్లిం మహిళల్లో విటమిన్-డీ లోపం..!



జౌన్‌పూర్‌లోని ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం చేసిన పరిశోధనలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. 70శాతం మంది ముస్లింలు విటామిన్-డీ లోపంతో బాధపడుతున్నారని.. మరో 30శాతం మంది హిందూ మహిళలు వెన్నునొప్పి, వివిధ ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు. ఎముకల సాంద్రత తగ్గడం వల్ల పగుళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు తెలిపారు. మహిళలు సైతం ఈ విషయాన్ని గ్రహించరని.. కొన్ని సందర్భాల్లో ఎముకలు స్వయంచాలకంగా విరిగిపోతాయని తెలిపారు. ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం సీనియర్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమేశ్ కుమార్ సరోజ్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన 100 మంది హిందూ, 100 మంది ముస్లిం మహిళలపై నిర్వహించారు. పరిశోధన డేటా ప్రకారం.. పది నుంచి 20 సంవత్సరాల మధ్య వయసు గల 60 మందిపైగా ముస్లిం బాలికలు ఫ్యాక్చర్ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 35 మంది మహిళలు ఎముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. చాలా మంది మహిళలు ఆకస్మిక ఎముక పగుళ్ల సమస్యతో బాధపడుతున్నారని.. వైద్య పరిభాషలో దీన్ని ఆస్టియోమలేసియాగా పిలుస్తారని డేటా తెలిపింది. శరీరంలో విటమిన్ డీ పరిమాణం బాగా తగ్గిన సమయంలోనే ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హిందూ మహిళల్లో ఈ సమస్య 70 శాతం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. దీనికి ప్రధాన కారణం గ్రామాల్లో నివసించే చాలా మంది హిందూ మహిళలు పొలాల్లో పనిచేస్తుండడం వల్ల తగినంత సూర్యరశ్మి శరీరంపై పడడమే దీనికి కారణం. దీనికి విరుద్ధంగా ముస్లిం మహిళలు ఎక్కువ సమయం బురా? ధరించడం వల్ల సూర్యరశ్మిని శరీరాన్ని కాకపోవడం వల్ల విటమిన్-డీ స్థాయి తగ్గుతుందని పరిశోధనలో తేలింది. డాక్టర్ సరోజ్ బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో ఆస్టియోమలేసియా రోగులకు సాధారణంగా వెన్నునొప్పి, కండరాల ఉద్రిక్తత, తిమ్మిర్లు, చిరాకు వంటి సమస్యలు ఉంటాయని గుర్తించారు. ఎముకలు బలహీనపడతాయి. చాలామంది సాధారణ ఆరోగ్య సమస్యలుగా భావిస్తారని, నొప్పుల నివారణకు మందులు లేదంటే మల్టీ విటమిన్లు వంటి మందులను మాత్రమే తీసుకుంటారని డేటా పేర్కొంది. సమస్య నుంచి బయపటపడేందుకు ఉదయం, సాయంత్రం తేలికపాటి సూర్యకాంతిలో వ్యాయామం చేయడం.. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. అయితే, శీతల పానీయాలను ఎక్కువగా తీసుకోకూడదని చెబుతున్నారు. వాస్తవానికి శరీరంలో విటమిన్ డీ స్థాయి మిల్లీలీటర్‌కు 30 నుంచి 100 నానోగ్రాములు ఉండాలి. జౌన్‌పూర్‌లోని చాలా మంది మహిళల్లో, ఈ స్థాయి 20 కంటే తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. ఇది చాలా తీవ్రమైన పరిస్థితని.. ముస్లిం మహిళలు తీవ్రమైన ఎముకల సంబంధిత వ్యాధులతో ఎక్కువగా ప్రభావితమవుతున్నారని డేటా పేర్కొంది. 70 శాతం కంటే ఎక్కువ మంది ముస్లిం మహిళలు ఆస్టియోమలేసియా అనే వ్యాధితో బాధపడుతున్నారని పరిశోధనలో తేలింది. హిందూ మహిళల్లో ఈ సమస్య తక్కువగా ఉందని, ముస్లిం మహిళలు ఈ వ్యాధి బారినపడుతున్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఉమేష్ కుమార్ సరోజ్ తెలిపారు.

# సిగరెట్ కంటే చాక్లెట్స్ వెరీ డేంజర్..

చాక్లెట్, సిగరెట్ ఈ రెండింటినీ విపరీతంగా ఇష్టపడేవారు చాలా మంది ఉన్నారు. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులే అనే ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు. ధూమపానానికి తప్పదు భారీ మూల్యం.. పొగ తాగకండి..అంటూ ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు ఇచ్చినా సరే కొంతమంది మాత్రం మేమింతే అన్నట్లుగా ప్రవర్తిస్తారు. ముఖ్యంగా యువత ఫ్యాషన్ అంటూ అదే పనిగా సిగరెట్లు కాల్చుతారు. ఇక చాక్లెట్ విషయానికి వస్తే చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకు వీటిని చాలా ఇష్టంగా తింటారు. వీటిని మితంగా తీసుకుంటే పర్వలేదు కానీ ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. కొంత మంది మాత్రం వీటిని అదే పనిగా తినడానికి ఇష్టపడతారు. సిగరెట్, చాక్లెట్ ఈ రెండింటికీ మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులేనన్న ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు.



ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో ? ఏది ఎక్కువ హాని కలిగిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..

సిగరెట్లు లేదా చాక్లెట్.. మనం రోజూ ఐస్ క్రీం, చాక్లెట్, క్యాండీ, బిస్కెట్లు, అనేక ఇతర వస్తువులను తీసుకుంటాము, వాటిలో ఏదో ఒక విధంగా చక్కెర కలుపుతారు. చక్కెర రెండు రకాలు, ఒకటి సహజ చక్కెర, ఇది పండ్లు, పాల ఉత్పత్తులలో లభిస్తుంది. ఇది శరీరానికి ఎటువంటి సమస్యను కలిగించదు కానీ ఆహార పదార్థాలలో కలిపిన చక్కెర మన ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. దీని కారణంగా మీ ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది. మీరు క్రమంగా చక్కెరకు బానిసలవుతారు. ఇది సిగరెట్ల కంటే ప్రమాదకరమైనది. కొకైన్ బానిసలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులయ్యే విధంగానే ఊబకాయం ఉన్నవారు జంక్ ఫుడ్ పట్ల ఆకర్షితులవుతారని ఒక అధ్యయనంలో తేలింది. మీరు నిరంతరం చాక్లెట్ లేదా తీపి పదార్థాలు తీసుకుంటుంటే అది మీకు సిగరెట్ కంటే ప్రమాదకరం కావచ్చని నిపుణులు చెబుతున్నారు

# మీరు రోజూ చేసే కూరల్లో తెల్ల ఉల్లిపాయలను వాడండి.. ఎన్ని లాభాలో తెలిస్తే షాకవుతారు..!



ఉల్లిపాయలను మనం రోజూ అనేక కూరల్లో వేస్తూనే ఉంటాం. ఉల్లిపాయలు లేకుండా ఏ కూర కూడా పూర్తి కాదు అన్న సామెత అందరికీ తెలిసిందే. ఉల్లిపాయలను కచ్చితంగా కూరల్లో వేయాల్సిందే. అయితే ఆరోగ్య పరంగా చూస్తే ఉల్లిపాయలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లిపాయల్లో పలు రకాలు ఉంటాయి. తెల్లవి, పింక్ రంగులో ఉండేవి, బ్రౌన్ రంగులో ఉండేవి. పింక్ రంగులో ఉండే ఉల్లిపాయలను ఎర్ర ఉల్లిపాయలు అని, కొందరు ఎర్ర గడ్డలు అని కూడా పిలుస్తారు. ఇక తెలుపు రంగులో ఉండే ఉల్లిపాయలను కొందరు తెల్ల గడ్డలు అని కూడా అంటారు. ఈ క్రమంలోనే రంగులో ఉన్న తేడాను బట్టి ఆయా ఉల్లిపాయలు అందించే ప్రయోజనాలు కూడా వేర్వేరుగానే ఉంటాయి. తెల్ల ఉల్లిపాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆర్థరైటిస్ నొప్పులు..తెల్ల ఉల్లిపాయల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్, యాంటీ హిస్టామైన్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక తెల్ల ఉల్లిపాయలను తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధ వ్యాధులు వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు. తెల్ల ఉల్లిపాయల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ నొప్పులను తగ్గిస్తాయి. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. అందువల్ల తెల్ల ఉల్లిపాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. కొలెస్ట్రాల్ ఉన్నవారికి..తెల్ల ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్ కారణంగా వీటిని తింటే మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. తెల్ల ఉల్లిపాయల్లో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలోని ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తెల్ల ఉల్లిపాయల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. వీటిని తింటే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..తెల్ల ఉల్లిపాయలను ప్రీ బయోటిక్ ఫుడ్‌గా చెబుతారు. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. తెల్ల ఉల్లిపాయలను తినడం ద్వారా ఐనులిన్ వంటి ఫ్రక్టాన్స్ వృద్ధి చెందుతాయి. ఇవి మంచి బ్యాక్టీరియా కిందకు వస్తాయి. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. తెల్ల ఉల్లిపాయల్లో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. తెల్ల ఉల్లిపాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక తెల్ల ఉల్లిపాయలను రోజూ తింటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇలా తెల్ల ఉల్లిపాయలతో అనేక లాభాలను పొందవచ్చు.

# అద్భుతమైన ప్రయోజనాలను అందించే వేప నూనె..



ఆయుర్వేదంలో వేపకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వేపాకులు, బెరడు, పువ్వులు, పండ్లు.. ఇలా అన్ని భాగాల్లోనూ ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. వాటిని అనేక వ్యాధులను నయం చేసేందుకు భిన్న రకాలుగా ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే వేప నూనె ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగంలో ఉంటుంది. వేప పండ్లపై అధిక పీడనంలో ఒత్తిడి కలిగించడం ద్వారా వేప నూనెను తయారు చేస్తారు. వేప నూనె వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వేప నూనెలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అజాడిరాక్టిన్, నింబిన్, నింబిడిన్, గెడునిన్, నింబొలైడ్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు వేప నూనెలో ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ కారకాలుగా పనిచేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి. ఫంగస్ పెరగకుండా..వేప నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, చర్మ ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వేప నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు, గోర్లు, పాదాలు, గజ్జలు వంటి భాగాల్లో వచ్చే ఫంగస్, ఈస్ట్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఆయా భాగాల్లో ఉండే దురద, దద్దుర్లు తగ్గిపోతాయి. బ్యాక్టీరియా, ఫంగస్, ఈస్ట్ పెరగకుండా చేసే గుణం వేప నూనెలో ఉంటుంది. అందువల్ల ఆయా చర్మ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. వేప నూనెలో యాంటీ వైరల్ గుణాలు సైతం అధికంగానే ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ నూనె పలు రకాల వైరస్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తేలింది. దీని వల్ల జ్వరం వంటి వాటిని తగ్గించుకోవచ్చు. చర్మ సమస్యలకు..వేప నూనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మొటిమలు ఉండే ప్రాంతంలో ఎరుపుదనం, దురద, వాపులు తగ్గుతాయి. తామర, గజ్జి, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు సైతం వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని రాయడం వల్ల వాపులు, దురదలు, మంట తగ్గిపోతాయి. వేప నూనె సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి తేమను అందించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. ఎలాగైనా వాడవచ్చు..వేప నూనెను వాడడం వల్ల ముఖంపై ఉండే ముడతలు, వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. సహజసిద్ధమైన నిగారింపు వచ్చి యవ్వనంగా కనిపిస్తారు. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. వేప నూనెను అన్ని రకాల చర్మాలు ఉన్నవారు వాడవచ్చు. ముఖ్యంగా ఆయిల్ స్కిన్ ఉన్నవారు జిడ్డుగా అవుతుందని భయ పడాల్సిన పనిలేదు. దీన్ని వాడితే జిడ్డుగా ఉన్న చర్మం సాధారణ స్థితికి వస్తుంది. అధికంగా స్రవించే నూనెల ఉత్పత్తి తగ్గుతుంది. వేప నూనెను వాడితే పొడి చర్మం తేమగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. వేప నూనెను నేరుగా చర్మంపై రాయవచ్చు. లేదా ఏదైనా పదార్థంలో కలిపి కూడా వాడుకోవచ్చు. పెరుగు, పసుపు, తేనె, నిమ్మరసం, చల్లని పాలు, టమాటా గుజ్జు, బొప్పాయి గుజ్జు, కొబ్బరినూనె వంటి వాటిల్లో కలిపి ఆయా సమస్యలకు ఔషధంగా వాడుకోవచ్చు.

# ఎమ్మెల్యే సారు మా కాలానికి సిసి రోడ్డు మంజూరు చేయండి

మద్నూర్ /జులై 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఇందిరమ్మ సూసైటీ కాలనీ లో సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసి కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించాలని కాలనీ మహిళలు తమ యొక్క ఆవేదనను వ్యక్త పర్చడం జరుగుతుంది . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు మెనూర్ గ్రామంలోని ఇందిరమ్మ సూసైటీ లో ప్రధానంగా 9 ప్రధాన మార్గాలు ఉన్నాయి. వీటిలో సుమారు 40 లక్షల రూపాయల నిధులతో నూతన సిసి రోడ్డు పనులు చేపట్టి కాలనీ వాసుల యొక్క ప్రధాన సమస్య ను పరిష్కరించడం జరిగింది. ఈ 9 ప్రధాన మార్గాల లలో ప్రధానమైన 5వ మార్గంలో సిసి రోడ్డు వేయక కాలనీ వాసులకు నడవడానికి ఇబ్బందులు కలుగటం జరుగుతుంది. కొన్ని ప్రాంతాలలో మురికి కాలువ నీళ్లు రోడ్డుపై రావడం తో దుర్గాందా వాసన, దోమలు, బురద మాయంగా ఏర్పడటం తో మహిళలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బురద నీటి నుంచే వెళ్ళవలసి వస్తుంది. 5 వ ప్రధాన దారి కు వ్యవసాయా క్షేత్రానికి వెళ్లే మార్గం కావడం తో కాలనీ వాసులతో పాటు రైతన్నలు కూడా ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోడ్డు మార్గాన్ని పర్షిలించి ఈ రోడ్డును సిసి రోడ్డుగా మార్చి కాలనీ వాసుల యొక్క సమస్యలను పరిష్కాలించాలని కోరారు. ఈ దారి గుండా అంగన్వాడీ కేంద్రానికి గర్భని స్త్రీలు, బాలింతలు నడవడానికి ఇబ్బందులు పడుకుంటూ నడవడం జరుగుతుంది. వయసు పెద్ద వారు బురదలో పడటం జరుగుతుంది. ఇప్పుకటికైన కాలనీ వాసులతో పాటు ఈ కాలనీ గుండా వ్యవసాయా క్షేత్రం దారి కావడం తో నూతన సిసి రోడ్డు నిర్మాణంతో రైతన్నలకు కూడా సౌకర్యం కలుగుతుందని తెలుపుతున్నారు. వర్ష కాలం కావడం తో ఈ మార్గంలో లోతైనా లొందాలు, గుంతలు ఉండటం తో మురికి కాలువ నీరు, వర్షపు నీరు ఆగి రోడ్డు పూర్తిగా బురదమయంగా ఏర్పడటం తో కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగడం జరుగుతుంది. స్థానిక నేతలు ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లి ఈ దారిలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కోరడం జరుగుతుంది.





## వెదురుగట్టలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం



చొప్పదండి /కరీంనగర్, జులై 20 (అక్షరం న్యూస్)

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెదురుగట్ట గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, ఎమ్మెల్యే నిధులతో నిర్మిస్తున్న 5 లక్షల రూపాయల డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధి ని వేగవంతం చేస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తనదైన శైలిలో సుపరిపాలన అందిస్తున్నారని, వారి సహకారంతో వెదురుగట్ట గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ గూడ్స్ డ్రైవర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



చొప్పదండి /కరీంనగర్,జులై 20 (అక్షరం న్యూస్)

ఆర్నకొండ గూడ్స్ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు గా దామెర నాగరాజు,గౌరవ అధ్యక్షులు గా బొల్లం సంపత్, వైస్ ప్రెసిడెంట్ గా కాడే శ్రీధర్, కూన అనీల్,కోశాధికారిగా చిలుముల మహేష్, కుక్కల రమేష్, సమాచార కార్యదర్శిగా ఉండుంటి అబ్రహం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## కవి రచయిత నూనె రాజేశంకు ఘన సన్మానం



ఓదెల/ పెద్దపల్లి జూలై 20(అక్షరం న్యూస్) తెలంగాణ ఉద్యమకారుడు కవి రచయిత నూనె రాజేశం ముదిరాజ్ కు ఘన సన్మానం కరీంనగర్ ఫిలీమ్ భవన్ లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో మహా కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవ సదస్సు మరియు కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కవులు రచయితలు పాల్గొని మహాకవి దాశరథి రాసిన పాటలను పద్యాలను కవితలను ఆలపించారు అందులో భాగంగా కవి రచయిత నూనె రాజేశం ముదిరాజ్ పాల్గొని కవిత గానం చేశారు అనంతరం కవులతో పాటుగా రచయితల సంఘం నిర్వాహకులు ముఖ్య అతిథిగా గంగుల కమలాకర్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం నిర్వాహకులు అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ గోమాటి శంకర్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గన్నమరాజు గిరిజా మహార్ బాబు తిరునగరి శరత్ చందన్ గంద్ర లక్షణరావు తదితరుల చేతుల మీదుగా నూనె రాజేశంను శాలువా ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించారు కవులు రాసిన కవితలను ముద్రణకు పంపుతామని ఇలాంటి కవితలు ప్రజలకు ఎంతో అవసరమని ఇంకా మంచి మంచి కవితలు రాసి ఇవ్వాలన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు.. నోరు అదుపులో పెట్టుకో

- కేటీఆర్ పై నీకు మాట్లాడే అర్హత లేదు
- హెచ్చరించిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 20 (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన అనుచిత వాక్యాలు చేసినందుకు తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ పైన మాట్లాడే అర్హత నీకు లేదని మండిపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష పదవి కేటీఆర్ ఇచ్చింది మర్చిపోయావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల గురించి మాట్లాడే అర్హత నీకు లేదని అన్నారు. కేటీఆర్ ఎంత అభివృద్ధి చేసిండో సిరిసిల్ల ప్రజలకు తెలుసని కేటీఆర్ ను ఎప్పటికీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అన్నారు. మిమ్మల్ని మల్కాజ్గిరి ప్రజలు తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేసుకో కేటీఆర్ ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసినా మహా నాయకుడని తెలంగాణ ప్రజలకు తెలుసని అన్నారు. మీరు కేటీఆర్ పైన మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, సూర్య, ఎస్.కె అప్రోచ్, మట్టి శ్రీనివాస్, అనిల్, నరేష్, అరవింద్, జోసఫ్, సురేష్, రాజేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని దుష్టశక్తులు అంటూ.. ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: అక్షరం న్యూస్ జులై 20

బోరబండ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతీ ఇవాళ(ఆదివారం) పాల్గొన్నారు. అమ్మవారికి బోనాలను విజయశాంతి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విజయశాంతిని ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోరాటాలు చేసి తీసుకువచ్చిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ అని అభివర్ణించారు. కొన్ని దుష్టశక్తులు తెలంగాణ లోపలికి రావడానికి ప్రయత్నిస్తున్నాయని షాకింగ్ కామెంట్స్ చేశారు విజయశాంతి. తెలంగాణ అనేది అక్షయపాత్ర అని ఉద్ఘాటించారు. తెలంగాణని దోచుకోడానికి మళ్లీ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని.. దుష్ట శక్తులు మాట్లాడేవి పట్టించుకోవద్దని చెప్పుకొచ్చారు. ప్రజల గుండెల్లో తెలంగాణ ఉందని నొక్కిచెప్పారు. ఎవరిని రాష్ట్రంలోకి రానివద్దని ఎమ్మెల్సీ విజయశాంతి కోరారు..

## మద్నూర్ మండల పద్మశాలి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

మద్నూర్ /జులై 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల పద్మశాలి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పద్మశాలి మండల అధ్యక్ష్యుడిగా ఉష్కల్వార్ శ్రీనివాస్ ను నియమించడం జరిగింది. మండల అధ్యక్ష్యుడిగా ఎన్నికైన ఉష్కల్ వార్ శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి తో పాటు సమస్త వర్గస్థులకు అందుబాటులో ఉండి సామజిక సేవా భాగంగా మండల కమిటీ పాలక వర్గం కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పద్మశాలి వర్గస్థుల యొక్క ముఖ్యమైన అభిప్రాయాలను స్థానిక ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లి సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు . పద్మశాలి మండల కమిటీకి సమస్త గ్రామస్థులు సోషల్ మీడియా, చరవాణి, వాట్సాఫ్, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విటర్ ద్వారా అభినందనాలు తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. మద్నూర్ మండల పద్మశాలి కమిటీ ఈ విధంగా ఉన్నది, ఉష్కల్వార్ శ్రీనివాస్ (మండల అధ్యక్షుడు), కిషన్, రాజు (ఉపాధ్యక్ష్యులు) మెరిగే శ్రీనివాస్ ( ప్రధాన కార్యదర్శి ), రచ్చ కుషాల్, అందె సందీప్ (వర్కింగ్ ప్రెసిడెంట్ ), నాగేష్ దేవిదాస్, నాగనాథ్ (జాయింట్ సెక్రెటరీ ) లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ఎన్నికల్లో మండల పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.



# పల్లెల్లో స్థానిక సంస్థల సందడి

- ఓటర్లకు ఎరవేస్తున్న నాయకులు మహిళా సంఘాలను ఆకర్షించుకునే పనిలో పార్టీలు రాత్రికి రాత్రి మీటింగులు మహిళా భవనాల నిర్మాణానికి హామీ పత్రాలు !
- మహిళలతో నిర్మాణాత్మకమైన సమావేశాలు ?

ఓదెల/ పెద్దపల్లి జూలై 20 (అక్షరం న్యూస్)

గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది ఆశావాహులు ఒకరినో ఒకరు వరసలు పెట్టుకొని పిలుచుకుంటూ బాగు న్నావా ఏం చేస్తున్నావు ఎలా ఉన్నావు ఇప్పుడు ప్రస్తుతా నికి ఎలా ఉంటుంది అని ప్రజలతో మాట కలుపుతూ మమేకమవుతున్నారు. కొంతమంది నాయకులు అయితే మహిళా ఓట్లు ఆకర్షించేందుకు మహిళా గ్రూపులను రాత్రి రాత్రి సమావేశాలు నిర్వహించి మహిళా భవనాలు కట్టివ్వడానికి హామీ పత్రాలను ఇస్తున్నట్లు సమాచారం దీనికి కొంతమంది మహిళలు ససేమిరా అంటూ కొంతమంది. ముందే మహిళా భవనం నిర్మాణం చేపట్టిన తర్వాతే ఓట్లు అడగాలని సతాయిస్తున్నట్లు విశ్వనియవర్గాల సమాచారం ప్రతి వాడవాడకు ఏదో ఒక కాడ డిన్నర్లు సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లకు దగ్గర అవుతున్న నాయకులు. ముఖ్యంగా ఓదెల మండలంలోని 22 గ్రామాలలో ఎక్కువ శాతం యువత అధికారం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దానికి కొన్ని ప్రధానమైన పార్టీలు సరి అయినటువంటి వ్యక్తిని ఎన్నిక చేయడం కోసం కసరత్తు మొదలు చేస్తుంది అని చెప్పాలి అధికార పార్టీ ఇటు ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు ప్రయత్నాలు మొదలు పెట్టారని అధికార పార్టీ కి కొంత వ్యతిరేకత ఉన్న స్థానిక ఎమ్మెల్యే ప్రతి వ్యక్తిని తన భుజాల మీద వేసుకొని గెలిపిస్తాడని నమ్మకం అధికార పార్టీ నాయకుల పై ఎక్కువగా కనిపిస్తుంది అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికల ముందు పెద్ద సవాలు మిగిలిందని చెప్పాలి స్థానికంగా రైతులు సాగునీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే ఈ నీటి కోసం ఇప్పటివరకు ప్రభుత్వం గానీ నాయకులు గానీ ఉసెత్తక




పోవడం రైతులు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇది భవిష్యత్తులో కొంత ఇబ్బంది కలిగించే విషయమని చెప్పకనే చెప్పచ్చు దీన్నే ప్రతిపక్ష పార్టీలు ఆయుధంగా మార్చుకొని ఎన్నికలకు వెళ్లి తన సత్తా చాటాలని అనుకుంటున్నాయని విశ్వనీయవర్గాల సమాచారం! కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథకాలు ప్రజల్లో బలంగా ఉండడంతో స్థానిక సంస్థల విజయం మాదేనని దీమాగా అధికార పార్టీ నాయకులు ఉన్నారు

**ఇంకా అమలు గాని ,సంక్షేమ పథకాలు**

**ప్రతిపక్ష నాయకులకు ఆయుధాలు**

కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేదని రెండు లక్షల పై రుణాలు మాఫీ కాలేదని మహిళలకు 2500 నిరుద్యోగ భృతి రావడం లేదని కౌలు రైతుకు 15000 అమలు కాలేదు. వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు అమలు కాలేదు. యువ వికాసం నిరుద్యోగులకు భరోసా కార్డు అమలు కాలే. విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలోని ఇంటర్నేషనల్ స్కూల్ కాలే పెన్షన్ 4000 ఇవ్వడం లేదు 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పురోగతి లేదు తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులు ఎత్తివేసి వారికి 250 గజాల ఇళ్లస్థలాలు కేటాయిస్తామని దాని ఊసే లేదు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ వట్టిలేని పంట రుణాలు మూడు లక్షల వరకు అందిస్తామని పూసే లేదు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలే ప్రతి విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం అన్న ప్రభుత్వం ఇప్పటివరకు చేయలే ఎలాంటి ఆర్థిక సాయం ఇవ్వలేదని అదేవిధంగా ఈ మధ్యలో ఇందిరమ్మ ఇండ్లకు అనేక కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణలు! ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాయకుల కు అక్రమ ఆస్తులు సంపాదించుకుంటున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి!

వీటి అన్ని ఆరోపణల మధ్య పార్టీ నాయకులకు స్థానిక సంస్థల విజయం నల్లేరు మీద నడికే అని పలు విమర్శలు వినిపిస్తున్నాయి చివరికి ప్రజలు ఎవరికి పట్టం కడతారో ఎవరిని ఓడిస్తారు ! రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విషయం తేలాల్సి ఉంది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూలై 20, అక్షరం న్యూస్. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986-87 సం.లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉల్లాసంగా సాగింది. 38 సంల అనంతరం ఆదివారం.మండలం లోని నర్సయ్యపల్లి విజయ గార్డెన్ లో విద్యార్థుల కలయుక లో ఒకరి కొకరు ఆప్యాయంగా పలకరించుకొని స్కూల్ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కీర్తిశేషులైన గురువులను, తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి లో క్లాస్ రూమ్ లో చేసిన చిలిపి చేష్టలను, తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరీ మహేందర్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆకుల నర్సయ్య లు మాట్లాడుతూ తమ రాజకీయ ఎదుగుదలకు గురువైన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ను స్మరించుకున్నారు. అనంతరం ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి జ్ఞాపిక బహూకరించి శాలువాలతో



సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షుడు సాదుల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్ లతో పాటు బండారి శ్రీనివాస్, దూడం ఆంజనేయులు, దూడం సురేష్, కుర్మ రమేష్ బాబు, పెందోట సత్యం, శ్రీనివాసరావు, కామని వెంకటేశ్వర్లు, కట్కూరి మురళి, ఇప్పకాయల భూమయ్య, వి లక్ష్మీనారాయణ, కర్ణకంటి సదానందం, వి రంగయ్య ఎస్ స్వామి ,ఎండి వసీముద్దీన్ సి .పద్మలత లతో పాటు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర

**అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి.**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్.**

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జులై 20, అక్షరం న్యూస్.

అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతో షాలతో ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాడపు ఎల్లమ్మ, పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వ హించారు. గౌడ మహిళ లందరూ భక్తి భావంతో ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లికి బోనం మెత్తుకొని బైండ్లవారి విన్యాసాలు



దప్పుచప్పులతో పురవీధుల్లో తిరుగుతూ పోచమ్మ తావుకు చేరుకొని నైవేద్యం సమర్పించి, మొ క్కులు చెల్లించుకు న్నారు. ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతోషా లతో, పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, మంద రమేష్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, ఆనపురం శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ అజయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్ తోపాటు గౌడ సంఘ శ్రేణులు, యువత మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి వాసికి మాజీ మంత్రి ముచ్చర్ల సత్తన్న పురస్కారం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జూలై 20 :మండలం లో ని వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ కు మాజీ మంత్రి ముచ్చర్ల సత్తన్న పురస్కారం అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిబద్ధతతో, ఎలాంటి స్వార్థం లేకుండా



ప్రజాసేవ లక్ష్యంగా తనదైన శైలిలో సామాజిక సేవ చేసినందుకు ఈ పురస్కారం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా మల్లేశ్ ను పలువురు నాయకులతోపాటు, మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అంధచేత



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జులై 20, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావు పల్లి గ్రామానికి చెందిన బుడిగే జంగాల కాలనీ వాసుడు మోటం సంపత్ మృతి చెందడంతో గర్రెపల్లి సర్పంచ్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు.మృతుడు మోటం సంపత్ కు ఘన నివాళులర్పిస్తూ, సంపత్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం అంత్యక్రియల కోసం నగదు ను మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు.

## నూతనంగా ఎన్నికైన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు కార్యదర్శులకు అభినందనలు

**-మాజీ జాతీయ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి**

**-తెలంగాణ రాష్ట్ర సభ్యులు జనగామ తిరుపతి**




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

నూతనంగా ఎన్నికైన అఖిల. భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ అధ్యక్షులు, కార్యదర్శులను మాజీ జాతీయ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సభ్యులు జనగామ తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరువన్నమలై లో ఆదివారం జరిగిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ జనరల్ బాడీ సమావేశంలో 2025 – 2027 రెండు సంవత్సరాల పాటు కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు, ఈయొక్క కమిటీలో జాతీయ అధ్యక్షుడిగా శ్రీ అయ్యప్ప దాస్ గారు, ప్రధాన కార్యదర్శిగా బేతి తిరుమలరావు, కోశాధికారిగా వంశీకృష్ణను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా నుండి అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ మాజి సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సభ్యులు జనగామ తిరుపతి నూతనంగా ఎన్నికైన జాతీయ కమిటీ కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భూతం రాజేష్, తోట రామ్మూర్తి, తుమ్మ సురేష్ కుమార్, పరస రామస్వామి, అబ్బా గంగాధర్, కొమరవెల్లి రాకేష్, కొత్తూరు భానుచందర్ ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బికినీలో అమెరికా కోడలు సెగలు పుట్టిస్తుందిలా



బాలీవుడ్ హాట్ బ్యూటీ ప్రియాంక చోప్రా గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. బాలీవుడ్ లోనే టాప్ రెమ్యూనరేషన్ తీసుకొనే హీరోయిన్ గా ప్రియాంకా ఎప్పుడో రికార్డ్ సృష్టించింది. ఇక కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తనకన్నా పదేళ్లు చిన్నవాడైనా పాప్ సింగర్ నిక్ జోనాస్ ను ప్రేమించి పెళ్లి చేసుకొని అమెరికా కోడలిగా సెటిల్ అయ్యిపోయింది. ఇక అమెరికాకు వెళ్ళాకా.. హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా మారింది. అడపాదడపా హిందీ సినిమాల్లో కనిపిస్తూనే ఉంది. ఇక ఇప్పుడు ఈ చిన్నది టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం %బూవీదీ%29. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాపై యావత్ భారతదేశం భారీ అంచనాలను పెట్టుకున్న విషయం తెల్సిందే. అమెజాన్ అడవుల నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడట రాజమౌళి. ఇక ఈ చిత్రం పీసీ నెగిటివ్ రోల్ లో నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు అమ్మడు ఏం చేసినా తెలుగువారు అంతగా పట్టించుకొనేవారు కాదు. ఎప్పుడైతే మహేష్ సినిమాలో నటిస్తుందో అప్పటి నుంచి ఈ చిన్నది ఏం చేసినా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతుంది. తాజాగా పీసీ సోషల్ మీడియాను సెగలు పుట్టించింది. అమ్మడి అందాల ఆరబోతకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉందని అందరికీ తెల్సిందే. ముఖ్యంగా పీసీ బికినీ ట్రీట్ కు ఫిదా కానీ ప్రేక్షకుడు లేడు అంటే అతిశయోక్తి కాదు. పర్ఫెక్ట్ బాడీతో ప్రియాంక పిచ్చెక్కిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి బికినీ ట్రీట్ తో బెంబేలెత్తించింది. భర్త నిక్, కూతురు మాల్తీలతో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ కనిపించింది. బికినీ వేసుకొని.. సముద్రపు ఒడ్డున నడిచి వస్తుంటే దేవకన్యలానే కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. మరి S S M B29తో ప్రియాంక ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## హరి హర వీరమల్లు చిత్రం నిర్మాతపై ఫిర్యాదు..

**బకాయిలు ఇప్పించాలని T F C Cకి రెండు సంస్థల రిక్వెస్ట్..!**



పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం హరి హర వీరమల్లు. ఈ మూవీ ఈ నెల 24న విడుదల కానున్నది. ఈ మూవీని ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం తెరకెక్కించారు. తమకు బకాయిలు ఉన్నారని.. వాటిని వసూలు చేయించాలని రెండు సంస్థలు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నైజాం డిస్ట్రిబ్యూషన్ హక్కులకు సంబంధించి రెండు సినిమాల విషయంలో ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను ఆయన ఇప్పటి వరకు చెల్లించలేదని రెండు సంస్థలు ఆరోపించాయి. 'ఆక్సిజన్' మూవీకి సంబంధించి రూ. 2.5 కోట్ల రికవరీ కోసం ఏషియన్ ఎంటర్‌ప్రైజెస్, అలాగే 'ముద్దుల కొడుకు','బంగారం' చిత్రాలకు సంబంధించిన రూ. 90వేల రికవరీ కోసం మహాలక్ష్మీ ఫిల్మ్స్ ఫిల్మ్ చాంబర్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది.హరి హర వీరమల్లు మూవీ విడుదలకు ముందే తమ బకాయిలు వసూలు చేయాలని రెండు సంస్థలు కోరాయి. అయితే, ఈ విషయంలో ఇతర డిస్ట్రిబ్యూటర్లు సహకరించాలని కోరడంతో పాటు ఫిల్మ్ ఛాంబర్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాయి. అయితే, పవన్ సినిమా విడుదలకు సమయం పడుతున్న నేపథ్యంలోనే వివాదంలో చిక్కుకోవడం చర్చనీయాంశంగా మారింది. హరిహర వీరమల్లు మూవీ రెండు పార్టులుగా రానున్నది. తొలి పార్ట్-1 24న విడుదల కానున్నది. హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటిస్తున్నది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మించారు.

# మూడో నెంబర్ మ్యూజికల్ చైర్

ఇంగ్లండ్‌తో మూడో టెస్టు ఓటమి నేపథ్యంలో భారత జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో మూడో నెంబర్ స్థానంపై మరోసారి చర్చ మొదలైంది. గతంలో దిగ్గజ ఆటగాడు రాహుల్ ద్రవిడ్, అనంతరం చటేశ్వర్ పుజార నెం.3 స్థానాన్ని సమర్థవంతంగా భర్తీ చేశారు. అయితే పుజార జట్టులో స్థానం కోల్పోవడంతో కొంతకాలంగా కీలకమైన మూడో నెంబర్‌లో పలువురు ఆటగాళ్లను పరీక్షిస్తున్నారు. ఒకవిధంగా ఈ స్థానం 'మ్యూజికల్ చైర్'గా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్‌తో ఇప్పటివరకు జరిగిన మూడు టెస్టుల్లో ఇద్దరు బ్యాటర్లను ఆ స్థానంలో పరిశీలించారు. మొదటి టెస్టులో సాయి సుదర్శన్‌ను బరిలో దింపారు. తన అరంగేట్ర టెస్టు (లీడ్స్) అయిన ఆ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సుదర్శన్ డకౌట్ కాగా, అతను రెండో ఇన్నింగ్స్‌లో (30 పరుగులు)నూ ఆకట్టుకోలేకపోయాడు. భారత జట్టు ఘన విజయం సాధించిన బర్మింగ్‌హామ్ రెండో టెస్టులో సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్‌ను మూడో నెంబర్‌లో పంపారు. 31, 26 స్కోర్లతో నాయర్ తన పునరాగమనానికి న్యాయం చేయలేకపోయాడు. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ టెస్టులోనూ నాయర్ (40, 14) విఫలమయ్యాడు. దాంతో ఐదు మ్యాచ్‌ల సిరీసలో 1-2తో వెనుకంజలో ఉన్న భారత్..రేస్‌లో నిలవాలంటే ఈనెల 23 నుంచి జరిగే నాలుగో టెస్టులో గెలిచి తీరాల్సిందే. ఈక్రమంలో మూడో నెంబర్ బ్యాటర్ భారీగా పరుగులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. వాస్తవంగా..కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ స్థానంలో ఆడాలని భావించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు జరగడంతో కేఎల్ రాహుల్ మూడో నెంబర్‌లో దిగాడు. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఆడాలని గిల్ నిర్ణయించుకోవడం తో..మూడో నెంబర్ బ్యాటర్‌కోసం సెలెక్టర్లు మరోసారి వెతుకులాట ప్రారంభించాల్సిన పరిస్థితి ఏర్పడింది.



టీమిండియాకు సుదీర్ఘకాలం పాటు ఈ స్థానంలో ప్రాతినిథ్యం వహించాల్సిన ఆటగాడిని కనుగొనడం ఆషామాషీ కాదు. గతంలో మూడో నెంబర్‌లో ఆడిన బ్యాటర్లు నాటి కెప్టెన్లకు ఎంతో ఊరట నిచ్చారు. సచిన్‌కు ద్రవిడ్, కోహ్లీకి పుజార అండగా నిలిచారు. ఇప్పుడు గిల్‌కు కూడా అలాంటి భరోసా ఇవ్వాల్సిన బ్యాటర్ అవసరం. ఈ క్రమంలో సుదర్శన్, నాయర్‌లను పరీక్షించారు. వారు రాణించకపోవడంతో ఇంగ్లండ్‌తో మిగిలిన టెస్టులకు ఇప్పుడు మళ్లీ వెతుకులాట మొదలైంది. మూడో నెంబర్ బ్యాటర్ 30, 40 రన్స్ చేయడం కాదని, శతకాలు సాధించాల్సిందేనని అలనాటి ఆటగాడు ఫరూక్ ఇంజనీర్ అంటారు. ఈ స్థానంలో ఆడిన దిలీప్ వెంగ్‌సర్కార్ లార్డ్స్‌లో ఏకంగా 3 సెంచరీలు కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మరి కీలకమైన నాలుగో టెస్టులో మూడో నెంబర్ బ్యాటర్ విషయంలో జట్టు యాజమాన్యం తీసుకొనే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ ఏర్పడింది.

## బిన్నీకి 70 ఏళ్లు దాటినా పదవిలో కొనసాగేనా

- **బీసీసీఐ చీఫ్ మార్పుపై ఉత్కంఠ!**
- **పార్లమెంట్‌లో చర్చకు రానున్న కొత్త క్రీడాబిల్లు**
- **బిల్లు ఆమోదం పొందితే మళ్లీ రోజర్‌కు చాన్స్?**

న్యూఢిల్లీ: బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీకి శనివారంతో 70 ఏళ్లు నిండాయి. దీంతో బోర్డు రాజ్యాంగం ప్రకారం గరిష్ఠ వయోపరిమితి దాటడంతో బిన్నీ తన పదవికి అనర్హుడవుతాడు. ఈ నేపథ్యంలో.. సెప్టెంబరులో జరిగే వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశం (ఏజీఎం) వరకు అతడు కొనసాగుతాడా? లేదా ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి తప్పుకొంటాడా? అనే విషయమై ఉత్కంఠ కొనసాగుతోంది. అంతేకాకుండా జాతీయ క్రీడా బిల్లు ముసాయిదా రూపంలో మరో ట్విస్ట్ బిన్నీకి అనుకూలంగా మారే అవకాశం కనిపిస్తోంది. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో నూతన క్రీడా బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఈ డ్రాఫ్ట్ ప్రకారం పాలకుల వయోపరిమితిని 70 నుంచి 75 ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందితే.. జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్ఎసఎఫ్)లకు అన్నింటికీ ఈ నిబంధన వర్తించనుంది. బీసీసీఐ కూడా ఎన్ఎసఎఫ కావడంతో.. ఆ చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నిబంధనల్లో కూడా ఎక్కడా వయో పరిమితులు విధించలేదు. ఇలా చూస్తే బోర్డు అధ్యక్షుడిగా బిన్నీ మరో ఐదేళ్లు కొనసాగవచ్చు. ఇదే విషయమై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, న్యాయనిపుణులతో బిన్నీ ఈపాటికే చర్చించినట్టు తెలుస్తోంది. మరోవైపు, బోర్డులో చక్రం తిప్పగల పెద్దలు కూడా మరో మూడేళ్లు బిన్నీనే కొనసాగించాలని భావిస్తున్నారట. కొందరు మాత్రం కొత్త బిల్లు వచ్చే వరకు శుక్లాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించాలంటున్నారట.

# ఐసీసీ సంచలన అప్‌డేట్..

## 2031 వరకు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ అక్కడే




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా జూలై 20, 2025న జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలను (%×జజ ఔజ ప్రకటించింది. వీటిలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ () ఫైనల్ గురించి కీలక అప్‌డేట్ వచ్చింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లు 2031 వరకు ఇంగ్లండ్‌లోనే జరుగుతాయని తెలిపింది. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ ఈ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తోందని, అందుకే 2027, 2029, 2031 ఎడిషన్‌ల హోస్టింగ్ హక్కులను కూడా ఇంగ్లండ్‌కు ఇచ్చినట్లు వెల్లడించింది.

గతంలో సౌతాంప్టన్ (2021), ది ఓవల్ (2023), లార్డ్స్ (2025)లో ఈ ఫైనల్‌లు జరిగాయి. ఇంగ్లండ్‌లో జూన్ నెలలో వాతావరణం అనుకూలంగా ఉండటం, %జుజదీ% అద్భుతమైన నిర్వహణ వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీంతో క్రికెట్ అభిమానులకు ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌లను ఇంగ్లండ్ మైదానాల్లో చూసే అవకాశం మరో ఆరేళ్లు కొనసాగనుంది. ఒకే చోట జరిగే నిర్ణయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఐసీసీ తీసుకున్న నిర్ణయాలలో మహిళా క్రికెటర్లు, యూఎస్ఏ క్రికెట్ సంస్కరణలు, కొత్త అసోసియేట్ సభ్యుల ఎన్నిక వంటి అంశాలు కూడా ఉన్నాయి.

### మహిళా క్రికెటర్లకు మద్దతు

ఐసీసీ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. ఆఫ్ఘానిస్థాన్ నుంచి వలస వచ్చిన మహిళా క్రికెటర్లకు సహాయం చేయడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (%దీజజ×), జుజదీ%, క్రికెట్ ఆస్ట్రేలియాతో కలిసి పనిచేస్తుంది. ఈ మహిళా క్రికెటర్లకు హై-పెర్ఫార్మెన్స్ శిక్షణ, దేశీయ మ్యాచ్‌లలో అవకాశాలు, 2025లో భారత్‌లో జరిగే %ూణ×% వరల్డ్ కప్, 2026లో ఇంగ్లండ్‌లో జరిగే %ు%20 వరల్డ్ కప్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ఈ చర్య క్రికెట్ పట్ల మక్కువ ఉన్న ఆఫ్ఘాన్ మహిళలకు కొత్త అవకాశాలు లభిస్తాయి.

### యూఎస్ఏ క్రికెట్‌కు గడువు

ఇదే సమయంలో ఐసీసీ.. యూఎస్ఏ క్రికెట్ బోర్డ్‌కు కఠిన ఆదేశాలు జారీ చేసింది. యూఎస్ఏ క్రికెట్ సంస్థ సరైన గవర్నెన్స్‌ను అనుసరించాలని, మూడు నెలల్లో స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించి, సంస్థాగత సంస్కరణలు చేయాలని ఆదేశించింది. ఒకవేళ ఈ షరతులను పాటించకపోతే, ఐసీసీ చర్యలు తీసుకోవచ్చని హెచ్చరించింది. అమెరికాలో క్రికెట్ వృద్ధి చెందాలంటే, ఈ సంస్కరణలు చాలా ముఖ్యమని స్పష్టం చేసింది.

### కొత్త అసోసియేట్ సభ్యులు

ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీ కి ముగ్గురు కొత్త అసోసియేట్ సభ్యులను ఎన్నుకున్నారు. వారిలో గురుమూర్తి పళని (ఫ్రాన్స్), అనురాగ్ భట్నాగర్ (క్రికెట్ హాంకాంగ్), గుర్దీప్ క్లైర్ (క్రికెట్ కెనడా) ఉన్నారు. వీరు క్రికెట్ అభివృద్ధికి కొత్త దిశను ఇస్తారని ఐసీసీ ఆశిస్తోంది.

### కొత్తగా చేరిన రెండు సభ్య దేశాలు

ఇదే సమయంలో ఐసీసీలోకి రెండు కొత్త దేశాలు వచ్చి చేరాయి. టిమోర్ లెస్టే క్రికెట్ ఫెడరేషన్, జాంబియా క్రికెట్ యూనియన్‌లకు అసోసియేట్ సభ్యత్వం ఇచ్చారు. దీంతో ఐసీసీ సభ్య దేశాల సంఖ్య 110కి చేరింది. ఈ కొత్త సభ్య దేశాలు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌ను మరింత ప్రాచుర్యంలోకి తేవడంలో సహాయపడతాయి.

## ఇంగ్లండ్ నిలిచింది

### రెండో వన్డేలో భారత్ ఓటమి



లండన్: భారత మహిళలతో జరుగుతున్న మూడు వన్డేల సిరీసలో ఇంగ్లండ్ జట్టు తమ ఆశలను సజీవంగా నిలుపుకొంది. కచ్చితంగా గెలిచి తీరాల్సిన రెండో వన్డేలో నాట్ సివర్ సేన ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది. ఫలితంగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 8 వికెట్ల తేడాతో గెలిచింది. ప్రస్తుతం సిరీసలో ఇరు జట్లు 1-1తో నిలవగా.. ఆఖరి మ్యాచ్ మంగళవారం జరుగుతుంది. వర్షం కారణంగా నాలుగు గంటలు ఆలస్యంగా ఆరంభమైన ఈ మ్యాచ్‌ను 29 ఓవర్లకు కుదించగా.. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 8 వికెట్లకు 143 పరుగులు చేసింది. మంధాన (42), దీప్తి శర్మ (30 నాటౌట్) మాత్రమే రాణించారు. ఎకెల్‌స్టోన్‌కు 3.. ఎర్లాట్, లిన్సే స్మిత్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో మరోసారి వర్షం ఆటంకం కలిగించింది. దీంతో లక్ష్యాన్ని 24 ఓవర్లలో 115 రన్స్‌గా నిర్ణయించారు. ఓపెనర్లు అమీ జోన్స్ (46 నాటౌట్), బ్యూమంట్ (34)ల ధాటికి ఇంగ్లండ్ 21 ఓవర్లలో 116/2 స్కోరుతో మ్యాచ్‌ను ముగించింది.

# మళ్లీ థియేటర్లకు వస్తోన్న.. మిస్టర్ కార్తీక్




గతంలో తెలుగులో ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, యుగానికొక్కడు, 7జీ బృందావన్ కాలనీ సినిమాలతో యూత్‌లో తనకంటూ ప్రత్యేక క్రేజ్ ఏర్పర్చుకున్న క్రియేటివ్ డైరెక్టర్ సెల్వ రాఘవన్ దర్శకత్వంలో 2011లో ధనుష్ హీరోగా, రిచా గంగోపాధ్యాయ హీరోయిన్‌గా తమిళంలో తెరకెక్కిన సినిమా 'మయక్కమ్ ఎన్న' ఈ చిత్రాన్ని 2016లో మిస్టర్ కార్తీక్ 'పేరుతో తెలుగులో రిలీజ్ చేయగా మంచి విజయం సాధించింది. ధనుష్ కెరీర్‌లో ఓ విభిన్న చిత్రంగా గుర్తింపు తెచ్చుకుంది. కాగా జూలై 27న ధనుష్ బర్త్ డే సందర్భంగా ఇప్పుడు ఈ సినిమాను మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. మిస్టర్ కార్తీక్ సినిమాను థియేటర్స్ లో రీ రిలీజ్ చేస్తున్నారు. ఓం శివగంగా ఎంటర్ప్రైజెస్ బ్యానర్ పై శ్రీమతి కాడబోయిన లతా మండేశ్వరి సమర్పణలో నిర్మాత కాడబోయిన బాబురావు ఈ సినిమాను తెలుగులోకి తీసుకు వస్తున్నారు. అయితే.. ఈ చిత్రంలో హీరో హీరోయిన్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ముఖ్యంగా హీరో అనారోగ్యం పాలవడం, భార్య అతన్ని చూసుకునే విధానం హృదయాన్ని తాకేలా దర్శకుడు తెరకెక్కించారు. ఇటీవల తమిళంలో ఈ సినిమాను విడుదల చేయగా మంచి ఆదరణను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు రెండు తెలు రాష్ట్రాలలోనూ ఈ మిస్టర్ కార్తీక్ చిత్రం అలరిస్తుందని నిర్మాతలు ఆశిస్తున్నారు.

## బికినీ వేసినంత ఈజీ కాదు పాప హిట్ అందుకోవడం

ఈ మధ్యకాలంలో సీనియర్ హీరోయిన్ల రీఎంట్రీలు ఎక్కువ అయిపోతున్నాయి. ఒకప్పుడు కుర్రకారు గుండెలను తమ అందాలతో కొల్లగొట్టిన హీరోయిన్స్.. ఇప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో అక్కలుగా, వదినలుగా, అమ్మలుగా కనిపిస్తూ కనువిందు చేస్తున్నారు. అయితే అవకాశాలు వచ్చినంత ఈజీగా హిట్ కొట్టలేకపోతున్నారు. అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు. అందులో అన్షు అంబానీ ఒకరు. అన్షు గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాలో ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే హీరోయిన్ గా నటించి మెప్పించింది. అందం, అభినయం కలబోసిన రూపం కావడంతో మొదటి సినిమాతోనే అమ్మడు మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తరువాత అన్షు ఇండస్ట్రీని యేలేస్తుంది అనుకున్నారు కానీ, అక్కడ అదేమీ జరగలేదు. మన్మథుడు తరువాత ప్రభాస్ సరసన రాఘవేంద్ర సినిమాలో కనిపించి కనుమరుగైంది. ఆ తరువాత అన్షు ఎక్కడ ఉంది.. ? ఏమైంది అనేది ఎవరికి తెలియలేదు. ఇక సోషల్ మీడియా పుణ్యమా అని ఇన్స్టాగ్రామ్ లో కనిపించింది. ఆ తరువాత మజాకా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. మన్మథుడు సినిమాలో ఉన్న అన్షు రూపం లేకపోయినా.. ఒక మోస్తరుగా అన్షును చూసి మరోసారి ఫ్యాన్స్ మనసు పారేసుకున్నారు. ఇద్దరు పిల్లల తల్లి అయినా కూడా ఆ రేంజ్ లో ఫిజిక్ ను మెయింటైన్ చేయడం అంటే మామూలు విషయం కాదు. అయితే ఈసారి అయినా అన్షు ఇండస్ట్రీని ఏలుతుందేమో అనుకున్నారు. కానీ, ఈసారి కూడా అమ్మడికి వర్క్ అవుట్ అవ్వలేదు. ఇక మునుపటిలా కాకుండా.. అన్షు ఇండస్ట్రీలో నెగ్గేవరకు వెనక్కి వెళ్లేలా కనిపించడం లేదు. ఇప్పుడున్న జనరేషన్ తగ్గట్టు అన్షు మోడ్రన్ గా మారిపోయి.. అందాల ఆరబోతకు కూడా సై అని హిట్ ఇచ్చేస్తుంది. తాజాగా అన్షు తన అందాల ఆరబోతతో సోషల్ మీడియాను షేక్ చేసింది. పింక్ కలర్ బికినీలో బీచ్ ఒడ్డున హొయలు పోతూ కనిపించింది. మొన్నటికి మొన్న బ్లాక్ బికినీలో కుటుంబంతో ఎంజాయ్ చేస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. బికినీ వేసినంత ఈజీగా హిట్ ను అందుకోలేవు అమ్మడు అంటూ నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఇంకొందరు ఎంత పద్దతిగా ఉండేది.. ఇప్పుడేంటి ఇలా మారిపోయింది అని చెప్పుకొస్తున్నారు. మరి అన్షు ముందు ముందు తాన్ సత్తా చాటుతుందో లేదో చూడాలి.

## భారతీయ చిత్రపరిశ్రమలో విషాదం..



అమితాబ్ 'డాన్' మూవీ దర్శకుడు చంద్ర బారోట్ కన్నుమూత

భారతీయ చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ దర్శకుడు చంద్ర బారోట్ (86) ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆయన అమితాబ్ బచ్చన్ హీరోగా తెరకెక్కిన 'డాన్' మూవీకి దర్శకత్వం వహించారు. 1978లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద హిట్‌ను అందుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ మూవీ బిగ్‌బీ అమితాబ్ కెరియర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే, గత ఏడు సంవత్సరాలుగా పల్మనరీ ఫైబ్రోసిస్‌తో పోరాడుతున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఆయన పల్మనరీ ఫైబ్రోసిస్‌తో పోరాడుతున్నట్లు ఆయన భార్య దీపా బారోట్ తెలిపారు. గురునానక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్స పొందారు. గతంలో ఆయన జస్లోక్ ఆసుపత్రిలో చేరారు.

# ఏడాదిలో 50 కథలు రిజెక్ట్.. నమ్మశక్యంగా లేదే



కొత్తగా ఇండస్ట్రీకి వచ్చినవారు ఒక సినిమా హిట్ అయ్యింది అంటే.. వెంటనే వరుస సినిమా అవకాశాలను అందుకుంటారు. వెంట వెంటనే సినిమాలు చేసేస్తూ ఉంటారు. కథలు నచ్చాయని ఒకే చెప్తారు. కానీ, అవి బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడతాయి. అందుకే ఓవర్ నైట్ స్టార్స్ గా మారినవారు చాలామంది ఇంకా మొదటి సినిమా సక్సెస్ అనే చెప్పుకుంటున్నారు. అయితే హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ అలా కాదు. ఒక్కో సినిమాకు చాలా గ్యాప్ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం రోషన్ గురించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఫ్యామిలీ హీరోగా శ్రీకాంత్ కు మహిళా అభిమానులు చాలా ఎక్కువ. జనరేషన్ మారేకొద్దీ తాను కూడా హీరోగా కాకుండా సపోర్టివ్ రోల్స్, విలన్ రోల్స్ లో మెప్పిస్తూ వస్తున్నాడు. ఇక తండ్రి పోలికలతో పాటు నటననుకూడా పుణికిపుచ్చుకున్న రోషన్.. నిర్మలా కాన్వెంట్ అనే సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. టీనేజర్ గా అందులో కనిపించి మెప్పించిన రోషన్.. తండ్రికి భారీ హిట్ ఇచ్చిన పెళ్లి సందడి సినిమానే ఈ జనరేషన్ కు తగ్గట్టు చూపించిన పెళ్లి సంద%ణ% సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన ఈ సినిమా ఆశించినంత విజయాన్ని అందుకోలేకపోయినా రోషన్ లుక్స్ కు, యాక్టింగ్ కు మంచి మార్కులే పడ్డాయి. ఇక పెళ్లి సంద%ణ% సినిమా తరువాత రోషన్.. రెండు సినిమాలను ప్రకటించాడు. ఒకటి తెలుగులో ఛాంపియన్ కాగా.. రెండోది మలయాళంలో వృషభ. మోహన్ లాల్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక అందరి హీరోల్లా వరుస సినిమాలు చేయకుండా రోషన్ ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఒక్క ఏడాదిలోనే రోషన్ 50 కథలను రిజెక్ట్ చేశాడని ఒక వార్త వినపడుతుంది. కొడుకు కెరీర్ కోసం శ్రీకాంత్ కూడా చాలా కష్టపడుతున్నాడట. ఇద్దరు కలిసి 50 కథలను వినడం.. కొన్ని నచ్చినా అవి ప్రేక్షకులకు రీచ్ అవుతాయో లేదో అని రిజెక్ట్ చేయడం జరిగిందట. ఈ వార్త వింటే నమ్మశక్యంగా లేదు కానీ, అలా అన్ని సినిమాలు చేసి పరాజయాలు అందుకోవడం కన్నా.. తొందర పడకుండా మంచి మంచి కథలను ఎంచుకొని కెరీర్ ను బిల్డ్ చేసుకోవడం మంచి విషయమే అని నెటిజన్స్ చెప్పుకొస్తున్నారు. మరి రోషన్.. ఛాంపియన్, వృషభ సినిమాలతో ఎలాంటి విజయాలను అందుకుంటాడో చూడాలి.

## ఇంట్లోకి వచ్చిన పామును పట్టుకున్న నటుడు సోనూసూద్.. వీడియో వైరల్



బాలీవుడ్ నటుడు సోనూ సూద్ మరోసారి తన ధైర్య సాహసాలతో వార్తల్లో నిలిచారు. ఇటీవల ఆయన నివసిస్తున్న ముంబైలోని సొసైటీ ఆవరణలోకి ఓ పాము ప్రవేశించడంతో అక్కడున్న వారంతా భయాందోళనకు గురయ్యారు. అయితే సోనూ సూద్ మాత్రం భయం లేకుండా స్వయంగా రంగంలోకి దిగి, ఆ పామును తన చేతులతో పట్టుకుని సురక్షితంగా ఓ సంచిలో వేశారు. సోనూ సూద్ పట్టుకున్నది విషరహితమైన ర్యాట్ స్నేక్ (జెర్రిపోతు) అని తెలిసింది. ఈ సంఘటన అనంతరం ఆయన ఒక ముఖ్యమైన సందేశాన్నిచ్చారు సోనూ. సాధారణ ప్రజలు పాములను పట్టుకునే ప్రయత్నం చేయవద్దని, ఇళ్లలోకి పాములు వస్తే వెంటనే నిపుణులను సంప్రదించి, వాటిని హింసించకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను సోనూ సూద్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయగా, అది క్షణాల్లో వైరల్ అయ్యింది. ఆయన ధైర్యానికి, అలాగే నిస్సహాయ ప్రాణుల పట్ల ఆయన చూపిన దయకు నెటిజన్లు పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఉపాసన బర్త్ డే.. స్పెషల్ గా విష్ చేసిన చరణ్



టాలీవుడ్ అడోరబుల్ కపుల్ లిస్ట్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన జంట మొదటి వరుసలో ఉంటుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఉపాసన.. కొణిదెల ఇంటి కోడలిగా, అపోలో బాధ్యతలు చూసుకుంటూ.. ఒక బిడ్డకు తల్లిగా ఎంతో సమర్థవంతంగా లైఫ్ ను లీడ్ చేస్తూ ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇక చరణ్– ఉపాసన ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెల్సిందే. షూటింగ్ లో ఎంత బిజీగా ఉన్నా కూడా చరణ్.. కొద్దిగా సమయం దొరికినా ఉపాసన ఒడిలో వాలిపోతాడు. ఇక పదేళ్ల తరువాత చరణ్ – ఉపాసన క్లిన్ కారాకు జన్మనిచ్చారు. అప్పటివరకు ఎన్ని అవమానాలు వచ్చినా కూడా తట్టుకొని నిలబడ్డారు. కారా జన్మించాక మెగా ఫ్యామిలీకి ఎంత కలిసి వచ్చిందో అందరికీ తెల్సిందే. ఇక నేడు ఉపాసన పుట్టినరోజు కావడంతో చరణ్ భార్యకు ఎంతో స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పుకొచ్చాడు. ప్రతి ఏడాది ఉపాసన పుట్టినరోజు విదేశాల్లో సెలబ్రేట్ చేసే చరణ్ ఈసారి ఇంటి వద్దనే చాలా సింపుల్ గా జరిపించాడు.

ఇంటివద్ద బెలూన్స్ మధ్యలో ఉపాసన నవ్వులు చిందిస్తూ కనిపించింది. ఆమె ముందు కారాను ఎత్తుకున్న చరణ్ బెలూన్స్ తో ఆడిస్తూ కనిపించాడు. ఇక ఈ ఫోటోను షేర్ చేస్తూ 'హ్యాపీ బర్త్ డే మోస్ట్ బ్యూటీఫుల్ పర్సన్.. ఉపాసన గాడ్ బ్లెస్స్ యూ' అని రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇక అభిమానులు సైతం ఉపాసనకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. చరణ్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్నాడు. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ నటిస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న పెద్ది త్వరలోనే రిలీజ్ కానుంది.

## ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో F ి1 సినిమా చూసిన రాజమౌళి.. వీడియో వైరల్




దిగ్గజ దర్శకుడు రాజమౌళి, రమా రాజమౌళి దంపతులు హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ లో ఉన్న » F ి 1 సినిమాను వీక్షించారు. ఆదివారం ప్రసాద్స్‌కి వెళ్లిన రాజమౌళి ఉదయం '%ఖీ%1' సినిమాను వీక్షించినట్లు తెలుస్తుంది. సినిమా అయిపోయిన అనంతరం రాజమౌళి బయటకు వెళుతున్న వీడియోను ప్రసాద్ యాజమాన్యం తాజాగా పంచుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇప్పటికే ఈ సినిమాను నటుడు విజయ్ దేవరకొండతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ చూడగా.. తాజాగా రాజమౌళి కూడా వీక్షించాడు.

సినిమాల విషయానికి వస్తే.. రాజమౌళి ప్రస్తుతం మహేశ్‌బాబుతో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అమెరికన్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా వచ్చిన చిత్రం %ఖీ%1. ఫార్ములా 1 రేసింగ్ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. బ్రాడ్ పిట్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో డామ్సన్ ఇడ్రిస్, కెరీ కాండన్, జావియర్ బార్డెమ్, టోబియాస్ మెంజీస్, సారా నైల్స్, కిమ్ బోడ్నియా, సామ్సన్ కాయో తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609